పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 123 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 04-8-2026 పేజీలు 12 వేల 5/-

# హైదరాబాద్‌లో బ్రిక్స్ సమావేశాలు

## బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందానికి భారత్ ఆతిథ్యం

**ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతిపై సభ్య దేశాల చర్చలు**

**పారదర్శక, సాంకేతిక ఆధారిత పరిపాలనపై ప్రత్యేక సదస్సు**

**ఆగస్టు 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో సమావేశాలు**

**హైదరాబాద్, ఆగస్టు 3 మీడియా టుడే**

బ్రిక్స్-2026కు అధ్యక్షత వహిస్తున్న భారత్ ఆధ్వర్యంలో బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం (ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశం, ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశం ఆగస్టు 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్నాయి. కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఈ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు, విధాన రూపకర్తలు, అవినీతి నిరోధక సంస్థలు, చట్ట అమలు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు. “స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం” అనే బ్రిక్స్--2026 ప్రధాన ఇతివృత్తానికి అనుగుణంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి రచనా షా సమావేశాలను ప్రారంభించనున్నారు. అవినీతి నిరోధం, పారదర్శక పరిపాలన, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంపై సభ్య దేశాలు విస్తృతంగా చర్చించనున్నాయి. ఈ సమావేశంలో ముఖ్యంగా సీమాంతర అవినీతి నిరోధం, అక్రమంగా తరలించిన ఆస్తుల రికవరీ, అవినీతి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్తుల ఆచూకీ గుర్తింపు, అప్పగింత ప్రక్రియలను వేగవంతం చేసే అంశాలపై చర్చలు జరగనున్నాయి. అలాగే బ్రిక్స్ ఆస్తుల రికవరీ నిపుణుల నెట్‌వర్క్ ద్వారా సమాచార మార్పిడి, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణను రూపొందించనున్నారు. ఆర్థిక సాంకేతికత, డిజిటల్ ఆస్తులు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థల వల్ల ఏర్పడే అవినీతి సంబంధిత ప్రమాదాలను ఎదుర్కోవడంపై కూడా సభ్య దేశాలు అనుభవాలు పంచుకోనున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అవినీతిని అరికట్టేందుకు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకునే అంశంపై కూడా చర్చించనున్నారు. ఆగస్టు 5న “ఆవిష్కరణ, సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన” అనే అంశంపై ప్రత్యేక అనుబంధ సదస్సు నిర్వహించనున్నారు. డిజిటల్ ప్రభుత్వ కొనుగోళ్ల వ్యవస్థ, పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, సాంకేతిక ఆధారిత పరిపాలనలో అమలు చేస్తున్న వినూత్న విధానాలను సభ్య దేశాలు ఈ వేదికపై పంచుకోనున్నాయి. ప్రజా పరిపాలనలో సాంకేతికత పాత్రను మరింత బలోపేతం చేయడంపై చర్చలు సాగనున్నాయి. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత్ నేతృత్వంలో నిర్వహిస్తున్న చివరి అవినీతి నిరోధక కార్యాచరణ బృంద సమావేశం ఇదే కావడంతో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సమావేశాల ద్వారా సభ్య దేశాల మధ్య ఆచరణాత్మక సహకారం మరింత బలోపేతం కావడంతో పాటు, ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతి నిరోధం, సాంకేతిక ఆధారిత పరిపాలన, సంస్థాగత సామర్థ్యాల పెంపులో దీర్ఘకాలిక సహకారానికి బలమైన పునాది ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు.




# బీజేపీ కంచుకోట బద్దలు

**బిహార్‌లోని బాంకీపూర్‌లో ప్రశాంత్ కిశోర్ విజయం**

**19,324 ఓట్ల మెజారిటీతో గెలుపు**

**నితిన్ నబీన్ ఖాళీ చేసిన సీట్లో బీజేపీ ఓటమి**

**మధ్యప్రదేశ్‌లో దాటియాను నిలబెట్టుకున్న కాంగ్రెస్**

**గుజరాత్‌లోని మంజల్‌పూర్ మళ్లీ బీజేపీదే**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 3: మీడియా టుడే**

జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ గెలుపు రుచి చూశారు. బీజేపీ కంచుకోటను బద్ధలుకొట్టి.. ప్రజాప్రతినిధిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ఘనంగా ఆరంభించారు. గతేడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయిప్పటికీ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన బాంకీపూర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో, విజయంతో మంచి బోణీ కొట్టారు. నితిన్ నబీన్ కుటుంబానికి కంచుకోట అయిన స్థానాన్ని కైవసం చేసుకుని, బీహార్‌లో బీజేపీకి గట్టి సవాల్ విసిరారు. దీంతో బీజేపీ జాతీయ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన తర్వాత ఎదురైన తొలి ఎన్నికల సమరంలో నితిన్ నబీన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. మరోవైపు గుజరాత్‌లోని మంజల్‌పూర్ స్థానాన్ని అధికార బీజేపీ నిలబెట్టుకోగా, మధ్యప్రదేశ్‌లోని దాటియా స్థానంలో ఓటర్లు కాంగట?ప్రకే పట్టం కట్టారు. మూడు రాష్ట్రాల్లోని మూడు అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం (ఈసీ) సోమవారం విడుదల చేసింది.

### జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

## గుర్తింపు కార్డులు జారీ చేస్తాం

### మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 3: మీడియా టుడే**

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి



ఢిల్లీ, ఆగస్టు 3: **మీడియా టుడే**

PKOC-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ్రాఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ్రాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు్రాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు. దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

# నిమ్స్ వైద్య బృందానికి సీఎం అభినందనలు

**వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సల మైలురాయిపై రేవంత్ రెడ్డి హర్షం**

**ప్రభుత్వ వైద్యంలో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్య**

**90 శాతానికి పైగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించడంపై ప్రశంసలు**

**మరిన్ని వైద్య విజయాలు సాధించాలని ఆకాంక్ష**

**హైదరాబాద్, ఆగస్టు 3 మీడియా టుడే**

హైదరాబాద్‌లోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించిన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందం, ఇతర సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ప్రజారోగ్య రంగంలో ఇది తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నిమ్స్ విజయంతో సాకారమవుతోందన్నారు. అధునాతన సాంకేతికతను ప్రభుత్వ వైద్య సేవల్లో ప్రవేశపెట్టి నాణ్యమైన చికిత్సను ప్రజలకు అందించడం ఆరోగ్య రంగంలో కీలక ముందడుగుగా అభివర్ణించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాల ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అత్యాధునిక చికిత్సను ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ఇటీవలే రెండు వేల మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సల మైలురాయిని చేరుకోవడం ద్వారా మరో కొత్త రికార్డు సృష్టించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. వైద్య సేవల నాణ్యత, సాంకేతిక సామర్థ్యం, వైద్య బృందం నిబద్ధతకు ఇది నిదర్శనమని కొనియాడారు. నిమ్స్ వైద్య బృందం సమిష్టి కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రోగుల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రమాణాలతో కాపాడేందుకు వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా నిమ్స్ మరిన్ని మైలురాళ్లు అధిగమిస్తూ తెలంగాణను వైద్య రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరించి ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.


File Ph

# ఎన్ఆర్ఐలకు భట్టి ఆహ్వానం

**మూడు ట్రిలియన్ డాలర్ల తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు**

**అమెరికాలో ఏటీఏ మహాసభల్లో ఉపముఖ్యమంత్రి ప్రసంగం**

**పెట్టుబడులకు సింగిల్ విండో విధానంలో వేగవంతమైన అనుమతుల హామీ**

**విద్య, మౌలిక వసతుల అభివృద్ధిలో సహకరించాలని విజ్ఞప్తి**

**బాల్టిమోర్ (అమెరికా), ఆగస్టు 3 మీడియా టుడే**

అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరంలో నిర్వహించిన 19వ అమెరికా తెలుగు సంఘం జాతీయ మహాసభల్లో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదేశాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించిన ప్రవాస భారతీయులు తమ సొంత రాష్ట్రం, గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే ప్రవాస భారతీయులకు సింగిల్ విండో విధానం ద్వారా వేగవంతమైన అనుమతులు అందజేస్తామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. వారు చేపట్టే పారిశ్రామిక, సామాజిక సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పరిశ్రమలు, సమాచార సాంకేతిక రంగం, సేవారంగం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 56 కిలోమీటర్ల మేర మూసీ నది ప్రక్షాళన, ఔటర్ రింగ్ రోడ్డుకు ఆవల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ‘ఫ్యూచర్ సిటీ’ అభివృద్ధి వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ ఆర్థికాభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని, రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్’ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో విద్యాసంస్థను 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ప్రవాస భారతీయులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ అధికారాలు కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే కృషిలో ప్రవాస భారతీయులు తమ అనుభవం, పెట్టుబడులు, నైపుణ్యంతో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



### అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్

## ప్రకటించి మోసం..

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 3 మీడియా టుడే**



అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఈరోజు (సోమవారం) మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. గడ్డం వేణు రాసింది సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని చెప్పుకొచ్చారు. వేణు రాసిన సూసైడ్ నోట్ సీఎం రేవంత్‌రెడ్డికి అందిందా...? రాష్ట్రంలో, దేశంలో యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు ఈ విషయంపై స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ కనపడరని చెప్పుకొచ్చారు.

# ప్రజల భద్రత, రక్షణలో నిరంతరం పోలీసు కృషి

## 20 లక్షల విలువైన 102 మొబైల్స్ బాధితులకు అందజేత




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 03.**

జిల్లాలో 14 వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ ఐపిఎస్.ఆర్థిక పరమైన అంశాలకు ఈరోజుల్లో మొబైల్ ప్రదాన్యమైనది.– సంవత్సర కాలంలో 1846 మొబైల్స్ రికవరీ.– ఇప్పటివరకు 4 కోట్ల 80 లక్షల విలువైన ఫోన్స్ రికవరి చేసి బాధితులకు అందించాం.– ప్రజల భద్రత, రక్షణలో రాత్రింబవళ్లు పోలీసు పని చేస్తుంది.– అత్యాశకు, దురాశకు పోతే సైబర్ మోసం తప్పదు.– రోడ్డు ప్రయాణ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.– మహిళ, బాలల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.– డ్రగ్స్, గంజాయిని మన సమాజం నుండి వెలివేయాలి.– మేము మీ పోలీస్.ఈరోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 14వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఉంటే నష్టాలు తప్పవు, అప్రమత్తంగా ఉండాలి సురక్షితంగా ఉండాలి అన్నారు, అత్యాశకు పోయి, ఆదమరిచి ఉన్నా సైబర్ మోసగాళ్లు ఆర్థిక నష్టం కలిగిస్తారు అన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందినది, రవాణాలో వేగం పెరిగింది వీటితో అదే స్థాయిలో సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి వీటిని తగ్గించాలంటే అవగాహన అప్రమత్త మార్గం అన్నారు. సమాజంలో మంచిని సమర్థించాలి చెడును ప్రశ్నించాలి అప్పుడే మన భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించ గలుగుతాం, సమాజంలో చెడు ఎక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతుంది సమాచారం ఇవ్వాలి, పిల్లలకు కష్టపడే తత్వాన్ని నేర్పించండి వృత్తుల పట్ల ప్రజల పట్ల సమాజం పట్ల గౌరవాన్ని సామాజికంగా ఎదగటాన్ని నేర్పించండి అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. త్యాశకు పోవద్దు ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని జదీ×, జ×ణ లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్దం అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ పెట్టుకోకవడం వలన, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదంలో సంబంధించిన ప్రాణా నష్టం గురించి వివరించారు. డ్రగ్స్ కు మన పిల్లలు అలవాటు పడితే బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని మన సమాజం నుండి గంజాయి నీ ప్రారదొరాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు. ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్, పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి. వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలిసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి.పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను జజు×= అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ×ు కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# సర్కారీ చదువులు గురువులే గీతమార్చాలి

**పాతకాలపు టీచర్ల నిబద్ధత మళ్లీ పుణికిపుచ్చుకోవాలి -ఐదేళ్ల లక్ష్యంతో పనిచేయాలని సీఎం రేవంత్ పిలుపు**

**టీచర్ల బాధ్యతపై సర్వత్రా కొత్త చర్చ - వసతులెన్ని కల్పించినా ఉపాధ్యాయుల బోధనే కీలకమంటున్న విద్యారంగ నిపుణులు**

**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్ల నిరంతరాయ శ్రమ విశేష ప్రతిభ, తీవ్రతను ఎదుర్కొనాలి. ఇన్నింటిని ఎదుర్కొని విజేతగా నిలిచిన వ్యక్తులు ఉద్యోగంలో చేరిన తర్వాత విద్యార్థులను ప్రతిభావం తులుగా తీర్చిదిద్దడంలో ఎందుకు విఫలమవుతున్నా రన్న చర్చ ప్రస్తుతం తెరపైకి వచ్చింది. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చుచేస్తున్నా. ప్రభుత్వ పాఠశాలలు ఆశించిన స్థాయిలో ఎందుకు నిలవడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంధించిన ప్రశ్నతో రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాలయాల తీరుపై హాట్ హాట్ గా చర్చ జరుగుతోంది. ఆయన మాటలు ఉపాధ్యాయులను విమర్శించడం కోసం కాకుండా, ప్రభుత్వ విద్యలో జవాబుదారీ తనం, బోధనా నాణ్యత, ఫలితాలపై ఆత్మ పరిశీలన అవసరాన్ని గుర్తు చేసే ప్రయత్నంగా విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, పోషకాహారం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ నియామకాలు వంటి అంశాలపై భారీగా పెట్టుబడులు పెడుతున్నా, ఆ పెట్టుబడులకు తగ్గ విద్యా ఫలితాలు రావడం లేదన్న అంశాన్ని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రస్తావించారు. ఉద్యోగంలో చేరాక తగ్గుతున్న నిబద్ధత: ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం అంత సులభం కాదు. వేలమందిలో కొద్ది మందికే అవకాశం లభిస్తుంది. అలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉద్యోగంలో చేరిన తర్వాత అదే స్థాయి నిబద్ధత, బోధనా ప్రమాణాలు కొనసాగించక పోవడం ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సైతం ఇదే అంశంపై ఫోకస్ పెట్టాలన్న డిమండ్ మేధావి వర్గాల్లో వ్యక్తమవుతోంది. నాటికీ... నేటికీ ఎంత తేడా! ఒకప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామాలకు కాలి నడకన వెళ్లి బోధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సౌకర్యాలు లేక పోయినా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా వారు పని చేసేవారు. వారి వద్ద సాంకేతిక వనరులు లేకపోయినా బాధ్యత ఉండేది. అప్పట్లో ప్రభుత్వ పాఠశాలలంటే సమాజంలో గౌరవం, గుర్తింపు ఉండేది. ఇప్పుడు మౌలిక వసతులు, సాంకేతికత పెరిగినా ఆ స్థాయి విశ్వాసం ప్రస్తుత ప్రభుత్వ ఉపాధ్యాయులపై లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.పీజీలు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వారసులు సైతం, ఇంటర్, డిగ్రీ మాత్రమే చదివిన ఉపాధ్యాయులు బోధించే ప్రైవేట్ విద్యాలయాల్లో తమ పిల్లలను చదివించడంపై అనేక విమర్శలు వ్యక్తము అవుతున్నాయి. నేటితరం ఉపాధ్యాయుల్లో కొందరు చిట్టీ, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలతో తమ బాధ్యతను విస్మరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ బడుల్లో ఏముంది.?చిన్న ప్రైవేట్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పోలిస్తే తక్కువ వేతనాలు, పరిమిత వసతులు, తక్కువ ఉద్యోగ భద్రత ఉంటాయి. అయినప్పటికీ అనేక ప్రైవేట్ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయి. దీనికి కారణం ఉద్యోగుల్లో జవాబుదారీతనం, యాజమాన్యాల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అభ్యాసన స్థాయిపై నిరంతర దృష్టిపెట్టడమే నని విద్యావేత్తలు అభిప్రాయప డుతున్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో కూడా ఇదే బాధ్యత పెరిగితే ఫలితాల్లో మార్పు సాధ్యమవు తుందని వారు సూచిస్తున్నారు.ఖర్చుకు తగ్గ ఫలితాలు ఎక్కడ.? ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేస్తోంది. మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉపాధ్యాయ వేతనాలు, ఇలా ప్రజల నుంచి పన్నులరూపంలో వసూళ్ల చేస్తున్న ధనం నుంచి పెద్దఎత్తున ఖర్చు చేస్తూ, ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు యత్నిస్తోంది. అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక, అభ్యాస సామర్థ్యం, మెరుగైన ఫలితాలు రాకపోవడం, ప్రజల్లో విశ్వాసం ఆశించిన స్థాయిలో పెరగక పోవడం ప్రధానంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఐదేళ్లలో మార్పు తీసుకురావాలన్న సీఎం: ప్రభుత్వవిద్యాభివృద్ధిని ఐదేళ్ల లక్ష్యంగా తీసుకుని పని చేయా లంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు సాధారణ సూచన కాదని, అవసరమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అయితే, వాటిని నాణ్యమైన విద్యగా మార్చడం ఉపాధ్యా యుల బాధ్యత అనే సందేశాన్ని ఆయన స్పష్టంగా ఇచ్చారని విద్యా రంగ నిపు ణులు పేర్కొంటున్నారు. విద్యాశాఖ మంత్రిగా మరొకరికి అవకాశం ఇవ్వబోమని, తానే స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పడంలోనే విద్యా ప్రమాణాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్న సంకేతాలను ఇచ్చినట్లయిందని వారు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోనే సరిపోదని, ఉపాధ్యాయ వర్గాల అకుంఠిత దీక్ష, నిబద్ధత, నిరంతర బోధన, విద్యార్థుల అభ్యాసనాసక్తులపై వ్యక్తిగత శ్రద్ధ, ఫలితాలపై జవాబుదారీతనం కీలకమని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి బాధ్యత తీసుకున్నప్పుడే ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తిరిగి వస్తుందని వారు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రజా కళల్ని ప్రోత్సహించాలి

**- ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ**

**అభ్యుదయ ఆలోచనలతో ప్రజలను చైతన్యవంతం చేయాలి**

**- ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్దన్**

**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరిజిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ గాయని జానకి సంస్కరణ సభ స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది.ఈ సంస్కరణ సభకు ముఖ్య అతిధిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రముఖ గాయని జానకి వందలాది పాటలతో దేశాన్ని గర్వించదగినటువంటి గానంతో తన జీవితాన్ని ప్రస్తావించి అభ్యుదయ ఆలోచనలతో అనేక అవార్డులు వచ్చినా కూడా వాటికి తిరస్కరించి ప్రజల కోసం ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం నిరంతరం కృషి చేసినటువంటి గాన కోకిల జానకి అని అన్నారు. అదేవిధంగా ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ అరుణోదయ నాగన్న అభ్యుదయ ఆలోచనతో తన పాటలతో ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలకపాత్ర వహించి వయసు మీద పడుతున్న కూడా ప్రజల కోసమే చిరస్థాయిగా నిలవాలని ఒక అభ్యుదయ శాస్త్రంగా మలచుకొని ఎక్కడో చీకాకోనగరాన పుట్టినటువంటి ఎర్రజెండ అని గ్రామస్థాయి దాకా పాట రూపంలో తీసుకువచ్చినటువంటి గొప్ప సామాజిక సాంస్కృతిక అభ్యుదయ ఆలోచనతో ఉన్నటువంటి వ్యక్తి అరుణోదయ నాగన్న అని అన్నారు.స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించినటువంటి ఐక్య సాంస్కృతిక కళాకారుల చైతన్యంతో మనమందరం ఏకతాటి పైకి రావడం ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో మనందరం ఒకే వేదిక మీద ఉండి మతోన్మాద భావాజాలన్నీ పాట రూపంలో విస్మరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి



ముత్యాలు,రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, గంటేపాక శ్రీకృష్ణ,పిఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ,తెలంగాణ సాహితి జిల్లా కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి,రచయిత కళ్యాణి, అరుణోదయ జిల్లా బాధ్యులు ఆర్ ఉదయ్, భాస్కర్ నాయక్, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేశం,పిఎన్ఎం నాయకులు బర్రె మధు, మద్దూరు సాయి,శివగళ్ల సంపత్,గుర్రం

## కీసర రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, ఆగస్టు 03/ఆలేరు ఆర్సీ:**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, కీసర మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కీసర శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం అందించారు. అనంతరం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్యకి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపి భక్తులతో ఆప్యాయంగా పలకరించారు. ఆధ్యాత్మిక సంప్రదాయాలు, దేవాలయాల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూనే, దైవానుగ్రహం కోసం తరచూ ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా జక్క దయాకర్ రెడ్డి

మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వపల్లి గ్రామం సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.రైతు సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ,నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి నా బాధ్యతగా జిల్లా రైతు సంఘం బలోపేతం చేయడానికి సహాయశక్తి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జక్క దయాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## మాజీమంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి

**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడుర్ మండలం మరియు గ్రామానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన రాజకీయ దురంధరుడు, కింగ్ మేకర్, ప్రజాసేవే పరమావధిగా భావించి రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన మహానేత కీర్తిశేషులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి సేవలు ఆశయాలు చిరస్మరణీయం.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వినమ్ర నివాళులు అర్పించిన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కొండగడప అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు



**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కొండగడప గ్రామంలో సోమవారం రోజు అంగన్వాడి కేంద్రం రెండో సెంటర్లో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ పిల్లలకు యూనిఫామ్ అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన నాలుగో వార్డ్ కౌన్సిలర్ కొండ శోభ సోంమల్లు,ఎం ఎల్ హెచ్ పీ ఉమారాణి,ఆశా వర్కర్ బి ఎల్లమ్మ,ఏడబ్ల్యూసీ అలివేలు మంగ ,ఏడబ్ల్యూహెచ్ సిహెచ్.మంగమ్మ, గర్భావతులు, బాలింతలు, పిల్లల తల్లులు, పిల్లలు హాజరైనారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శోభ మాట్లాడుతూ తల్లుపాలు పిల్లలకు శ్రీరామ రక్ష అని తల్లిపాలు పిల్లలకు గంటలోపు పట్టించాలని,ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయని చెప్పారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మానసిక శారీరక వేధింపులు ఎదురైనప్పుడు అనుసరించాల్సిన పద్ధతులుపై కెజిబివీలో అవగాహన

**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సోమవారం రోజు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల/కళాశాల యందు బాలల సంక్షేమ కమిటీ (జఔజ) , మరియు "స్కోప్" (చీ+ూ) సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్సీ, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతినిధి కానుగంటి శ్రీశైలం, మరియు స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులు పరిరక్షణ, మరియు 1098,100, 108, 112, తదితర టోల్ ఫ్రీ నెంబర్లు గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. గుడ్ టచ్, బాడ్ టచ్, మానసిక , శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినీలు అనుసరించాల్సిన పద్ధతులు , మెలకువలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల ఎస్ఓ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిడబ్ల్యుసి ప్రతినిధులు శ్వేత, శ్రీకాంత్ మరియు పాఠశాల ఉపాధ్యాబృందం, పాఠశాల విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్స్ కాలేజీ విద్యార్థులకు అవగాహన సదస్సు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 3 :**
ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే ప్రోగ్రాంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్ తో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం కాంటాక్ట్ చేయడం జరిగింది. మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్ తో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై షి టీమ్ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైత్ర వస్త్ర బోటిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 03 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో శ్రీ చైత్ర వస్త్ర బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై బోటిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్, గట్టు బాలకృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బడంగ్‌పేట్ బీడీఎల్ కాలనీలో ఘనంగా బోనాల తొట్టెల ఊరేగింపు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 03 న్యూస్**



మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, బడంగ్‌పేట్ డివిజన్‌లోని బీడీఎల్ కాలనీలో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు విజయేందర్ (బిట్టు) ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, బీజేపీ సీనియర్ నాయకులు కుంటి భాస్కర్, బీజేవైఎం నాయకులు సతీష్ నంద, పవన్ కుమార్ పటేల్, మన్యం రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో ఇంటింటా SIR ఓటరు సవరణ కార్యక్రమం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 03 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ూ×= ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, ఇతర అవసరమైన మార్పులు చేసుకోవాలని అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ టీమ్స్.. ఆర్‌సీఐ రోడ్డులో నాలా పూడిక తొలగింపు

**బాలాపూర్(మీడియాటుడే రిపోర్టర్ )**



వర్షాకాలంలో కురిసే భారీ వర్షాల వల్ల ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ (వాటర్ స్టాగ్నేషన్) ఏర్పడకుండా చర్యలు తీసుకోవడం హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ టీమ్స్ ప్రధాన బాధ్యతగా కొనసాగుతోంది. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు క్యాచ్‌పిట్లు, నాలాలను నిరంతరం శుభ్రం చేస్తూ పూడిక తొలగింపు పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో బడంగ్‌పేట్ --బాలాపూర్ ఎక్స్ రోడ్స్ పరిధిలోని హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ సూపర్‌వైజర్లు ఆర్‌సీఐ రోడ్డులోని ప్రధాన నాలాను పరిశీలించి, అందులో పేరుకుపోయిన సిల్ట్ (పూడిక)ను జేసీబీల సహాయంతో తొలగించారు. వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వర్షాకాలం మొత్తం ఇలాంటి పనులను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ టీమ్స్ అప్రమత్తంగా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ



**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. ోమవారం రోజున మున్సిపల్ కార్మికులను రాష్ట్రంలో అన్ని రకాల కార్మికులకు స్కీం వర్కర్లకు ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ కనీసం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు అఖిల భారత, రాష్ట్ర నాయకత్వంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను నయా బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను బలపరుస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. జీవో ఎం.ఎస్.నెం. 6 ద్వారా కనీస వేతనాల అమల్లో జరుగుతున్న లోపాలను సరిదిద్ది, శాస్త్రీయంగా వేతనాలను సవరించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను సవరణ చట్టాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలో జరుగుతున్న ఈ సమావేశాల విజయవంతం కోసం కార్మికులు, ప్రజలు తమ వంతు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేశారు సల్ల రాజయ్య పాకాల శోభ గంగారపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్--రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

**పాల్వంచ,ఆగస్టు3(మీడియా టుడే):**
నవ లిమిటెడ్ పాల్వంచ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా రోహిణి ఫౌండేషన్, హైదరాబాద్ సహకారంతో పాల్వంచ జెడ్పీ ఉన్నత పాఠశాల, జగన్నాధపురం విద్యార్థుల కోసం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ "ఓరల్ కేర్ అండ్ ఐరన్ హెల్తీ చైల్డ్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని అన్నారు. చిన్న వయస్సులోనే నోటి పరిశుభ్రత, దంత సంరక్షణపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ ప్రతినిధి సైదులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు బల్లలు, డిజిటల్ పరికరాలు, మొబైల్ సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ఉపాధ్యాయుల నియామకం, అదనపు తరగతి గదుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను నవ లిమిటెడ్ చేపడుతోందని కొనియాడారు. హెడ్--సీఎస్ఆర్ డి. సుధాకర్ మాట్లాడుతూ, నవ లిమిటెడ్ ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత రంగాల్లో సమాజాభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. శిబిరంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామూర్తి, హెడ్ సీఎస్ఆర్ డి. సుధాకర్, లైజన్ ఆఫీసర్ సి.వి.వి.ఎస్.




మూర్తి, డీజీఎం (కమర్షియల్) ఎన్. ప్రసాద్, సీఎస్ఆర్ మేనేజర్ సి.హెచ్. శ్రీనివాసరావు, సీఎస్ఆర్ సిబ్బంది, రోహిణి ఫౌండేషన్ వైద్య బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రాధాన్యం

### ప్రజావాణిలో జిల్లా ఎస్పీసునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి ఆగస్టు 3**
ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధంగా వేగవంతమైన పరిష్కారం ప్రజావాణి కార్యక్రమంతో పోలీసులపై పెరుగుతున్న విశ్వాసం సోమవారం ప్రజావాణిలో 22 ఫిర్యాదుల స్వీకరణలిప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా వనపర్తి ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే నమ్మకమైన వేదికగా మారిందన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖపై విశ్వాసం ఉంచి, తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారుఈ రోజు ప్రజావాణిలో 22 ఫిర్యాదులు: 02 -- భార్యాభర్తల వివాదాలకు సంబంధించినవి 15 -- భూ తగాదాలకు సంబంధించినవి 05 -- పరస్పర గొడవలకు

# కార్మికుల విజయమే డిప్ సైడ్ బ్లాక్ కేటాయింపు

### కోడిపల్లి శ్రీలత - సింగరేణికి దక్కడం హెచ్ఎంఎస్ పోరాట ఫలితం.

**మణుగూరు:ఆగస్టు3(మీడియా టుడే):**
పీకేఓసీ డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకే దక్కడం హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన చేపట్టిన నిరంతర పోరాట ఫలితమేనని హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ, హెచ్ఎంఎస్--తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సింగరేణి బాయి బాట" కార్యక్రమంలోనే మణుగూరు మనుగడను కాపాడుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ దిశగా జరిగిన ఉద్యమాలకు ఫలితంగా పీకేఓసీ డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి కైవసం కావడం కార్మికుల విజయమని అన్నారు. ఎన్నో నెలలుగా కార్మికులు ఎదురుచూస్తున్న డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం పట్ల హెచ్ఎంఎస్ హర్షం వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అయితే, దీనితోనే ఆగకుండా మిగిలిన ఏరియాలకు సంబంధించిన బొగ్గు బ్లాక్‌లు కూడా సింగరేణి సంస్థకే వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్



డిమాండ్ చేసింది. అలాగే, మణుగూరు పీకేఓసీ డిప్ సైడ్ బ్లాక్‌లో చేపట్టే పనులను పూర్తిగా సింగరేణి శాశ్వత (పర్మినెంట్) కార్మికులతోనే నిర్వహించాలని హెచ్ఎంఎస్ తరఫున కోడిపల్లి శ్రీలత డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం

**మందమర్రి, ఆగస్టు 3, మీడియా టుడే.**



గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాయింట్ చెక్ పవర్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని కోరుతూ మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చిర్రకుంట ఉపసర్పంచ్ గిర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్--ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అధికారాన్ని కల్పించిందని తెలిపారు. అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ద్వారా చేపడుతున్న పనుల బిల్లులను ఉపసర్పంచ్‌లకు సంబంధం లేకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలతోనే డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు, మండలాల్లో మాత్రం నిబంధనల ప్రకారం సర్పంచ్--ఉపసర్పంచ్‌ల జాయింట్ చెక్ పవర్ ద్వారానే నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. అదే విధానాన్ని మందమర్రి మండలంలో కూడా అమలు చేసి, గ్రామపంచాయతీ నిధులను సర్పంచ్--ఉపసర్పంచ్‌ల సంయుక్త సంతకాల ద్వారానే విడుదల చేయాలని ఎంపీడీవోను కోరినట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు, చట్ట నిబంధనలకు అనుగుణంగా జాయింట్ చెక్ పవర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపసర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని గిర్నాటి జనార్ధన్ డిమాండ్ చేశారు.

## రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ నాలుగో మహాసభ తుక్కుగూడలో ఘనంగా నిర్వహణ




**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), ఆగష్టు 3 న్యూస్**
రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) నాలుగో జిల్లా మహాసభ తుక్కుగూడ పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెలకంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ హాజరై కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. చంద్రయ్య, జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు రామస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దత్తు నాయక్, శేఖర్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, జయపాల్ రెడ్డి, దేవేంద్ర గౌడ్, కొమగల రాజు, ప్రవీణ్ గౌడ్, మద్దిలేటి, చందు యాదవ్, మల్లేష్, శ్రీశైలం,రెడ్యానాయక్,కోటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. మహాసభలో కార్మికుల సమస్యలు, సంక్షేమ చర్యలు, కార్మిక ఉద్యమ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు శ్రీకారం

### అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 3 (మీడియా టుడే):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1--7) సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ సి. నారాయణ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని, తల్లుల ఆరోగ్యానికి కూడా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల థీమ్ తల్లిపాలకు ప్రాధాన్యత ఇద్దాం -- సుస్థిరమైన సహాయ వ్యవస్థలను ఏర్పాటు చేద్దాం అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చేర్చేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి మాట్లాడుతూ, తల్లిపాలు ఇవ్వడం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, ప్రభుత్వం ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాల్సిన అంశమని అన్నారు. ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలంటే తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించి, బాలింతలకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ మాట్లాడుతూ, ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలిచ్చే అలవాటును ప్రోత్సహించాలని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి స్వర్ణలత, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సునీల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సీడీపీవోలు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డీహెచ్ఈడబ్ల్యూతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న
# మహేశ్వరం బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 03 న్యూస్:** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్‌లోని తుక్కుగూడ, మంకాల్ డివిజన్లలో రావిర్యాల, మంకాల్, తుక్కుగూడ, సర్దార్‌నగర్ గ్రామాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం భక్తులు, గ్రామ ప్రజలను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. జగన్మాత అమ్మవారి కటాక్షం రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, మాజీ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, శివకుమార్ గౌడ్, మానిక మహేందర్, బోధ యాదగిరి రెడ్డి, రాజమౌని రాజు ముదిరాజ్, బాకీ విలాస్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు మధుమోహన్ గుప్తా, నర్సింగ్ రాజ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్ గౌడ్, డి. రాజు, బీజేవైఎం నాయకులు బి. రాకేష్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజీ శ్రీనివాస్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మీడియా టుడే కథనానికి స్పందించిన ఆలయ అధికారులు



**మీడియా టుడే ఆగస్టు 03 సారంగాపూర్ :** ?సారంగాపూర్ మండలంలో అడెల్లి ?ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై "పేరుకే పారిశుద్ధ్య కార్మికులు.. పనులకు మాత్రం మొహమాటం" అనే శీర్షికతో 'మీడియా టుడే'లో ఆదివారం ప్రచురితమైన కథనంపై ఆలయ కార్యనిర్వహణాధికారి కే. భూమయ్య స్పందించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, మీడియా టుడే లో వచ్చిన కథనాన్ని సానుకూలంగా తీసుకొని తక్షణ చర్యలు చేపడుతున్నామని ఈవో తెలిపారు. ?ప్రచురితమైన కథనంపై ఈవో వివరణ:నిరంతర పర్యవేక్షణ: అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు మరియు స్నానఘట్టాల వద్ద ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నాం. ?సిబ్బందికి హెచ్చరికలు: పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత కాంట్రాక్టర్ తో చరవాణిలో మాట్లాడి కార్మికులతో అత్యవసర సమావేశం నిర్వహించాం. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం. ?ప్రత్యేక శ్రద్ధ:భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆదివారం, మంగళవారం మరియు ఇతర విశేష దినాల్లో ఆలయ పరిసరాలు నిరంతరం శుభ్రంగా ఉండేలా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం."?భక్తుల విశ్వాసానికి, ఆలయ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. మీడియా టుడే లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుని లోపాలను తక్షణమే సవరిస్తున్నాం అని ఆలయ ఈవో తెలిపారు.

# పటాన్‌చెరు, గాంధారి ఆసుపత్రుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి - వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం అందజేత

### పటాన్‌చెరు ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి సేవలు అందుబాటులోకి తేవాలి

### 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి - సానుకూలంగా స్పందించిన మంత్రి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 3 :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ఆసుపత్రి ప్రారంభంతో పాటు, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, వైద్య రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజల ఆరోగ్య అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని తక్షణమే ప్రారంభించి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని కోరారు. అలాగే కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి ఆసుపత్రికి శాశ్వత ప్రాతిపదికన నూతన భవన నిర్మాణం చేపట్టడంతో పాటు, రోగుల రద్దీకి తగ్గట్టుగా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 104 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ?ఎమ్మెల్సీ లేవనెత్తిన ప్రతి అంశాన్ని మంత్రి సానుకూలంగా పరిశీలించారని, త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అంజిరెడ్డి తెలిపారు.



# గీతంలో మంత్రముగ్ధులను చేసిన మోహినియాట్టం యుగళ నృత్య ప్రదర్శన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 3 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మోహినియాట్టం యుగళ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. నిష్ణాతులైన నర్తకులు నీమా నిఖిల్, వీణా ఉన్నికృష్ణన్ గీతం డాన్స్ స్టూడియోలో ఈ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. గీతంలోని నృత్య అధ్యాపకురాలైన మైథిలి మరల్ అనూప్ సీనియర్ శిష్యులైన ఈ ప్రదర్శకులు, ఆమె ప్రఖ్యాత బృందానికి ప్రాతినిధ్యం వహిస్తూ అనేక ప్రతిష్ఠాత్మక సాంస్కృతిక ఉత్సవాలతో పాటు జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఇద్దరు నర్తకులు మోహినియాట్టంలో డిప్లొమాలు కలిగి ఉండగా, నీమా నిఖిల్ దూరదర్శన్ గ్రేడెడ్ కళాకారిణి కూడా. ఇది శాస్త్రీయ నృత్య సంప్రదాయంలో ఆమెకున్న ప్రావీణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. లలితా సహస్రనామం నుంచి ఎంపిక చేసిన శ్లోకాల ఆధారంగా, కేరళ యొక్క విశిష్టమైన భక్తి, నాటకీయ సంగీత సంప్రదాయమైన భావోద్వేగభరితమైన సోపాన సంగీతానికి అనుగుణంగా, మైథిలి మరల్ అనూప్ నృత్య దర్శకత్వం వహించిన హృద్యమైన దేవిస్తుతితో ఈ ప్రదర్శన ప్రారంభమైంది. మోహినియాట్టానికి నిర్వచనం ఇచ్చే సౌందర్యం, భక్తి, భావయుక్తమైన సొగసును ఈ ప్రదర్శన అద్భుతంగా ఆవిష్కరించింది. రెండవ ప్రదర్శనగా మహారాజా స్వాతి తిరునాల్ స్వరపరిచిన ఉత్సాహభరితమైన పదంగా సంగీత రూపకం 'ఉత్సవప్రబంధం' ప్రదర్శించారు. భావయుక్తమైన కథనం, సుందరమైన అభినయం ద్వారా, నృత్యకారులు ఒక అద్భుతమైన బంగారు తామర ఆకారపు రథంపై విచ్చేసిన దేవత ఎవరనే దానిపై ఒక ఊహాగానాల అలల సాగే సరదా సంభాషణను ప్రదర్శించారు. ఆ దైవ స్వరూపం దేవతల రాజు అయిన ఇంద్రుడని ఒక నృత్యకారిణి సూచిస్తే, ఇంద్రునికి వెయ్యి కళ్ళు ఉండాలని మరొకరు ప్రతివాదన చేస్తారు. చంద్రునికి ఉండే మచ్చ లేకపోవడం వల్ల, ఆయన గుర్తింపు కూడా ప్రశ్నించేలా చంద్రుడితో సహా ఇతర దైవిక అవకాశాలతో ఈ సంభాషణ కొనసాగు తుంది. ఆసక్తికరమైన ఈ సంభాషణ చివరికి, ఆ దైవం సాక్షాత్తు పద్మనాభ స్వామి అని వెల్లడి కావడంతో ముగిసింది. దాని గేయ సౌందర్యం, నాటకీయ ఆకర్షణతో ఇది ప్రేక్షకులను ఆనందపరిచింది. ఈ ప్రదర్శన ప్రఖ్యాత డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన ఉత్సాహభరితమైన 'థిల్లాన'తో ముగిసింది. లయబద్ధమైన వైభవాన్ని, సుందరమైన కదలికలను మేళవించిన తెలుగు సాహిత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అధ్యాపక బృందం, విద్యార్థులు, కళాభిమానులు ఈ ప్రదర్శనను ఘనంగా ప్రశంసించారు. నృత్యకారుల సాంకేతిక నైపుణ్యం, భావవ్యక్తీకరణ, రంగస్థల ప్రదర్శన పట్ల వారికున్న అభిరుచిని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందించడానికి, భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, నిష్ణాతులైన కళాకారులతో క్రమం తప్పని ప్రదర్శనలు, సంభాషణల ద్వారా గీతం హైదరాబాదు ప్రాంగణంలో ఉత్సాహభరితమైన సృజనాత్మక వాతావరణాన్ని సృష్టించడానికి లలిత, ప్రదర్శన కళల విభాగం చేస్తున్న నిరంతర ప్రయత్నాల్లో ఇటువంటి కార్యక్రమాలు ఒక భాగమని పేర్కొన్నారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్-58లో బోనాల ఏర్పాట్లను పరిశీలించిన సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ ( మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 03 న్యూస్ :** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి హిల్స్ డివిజన్-58లో పండుగ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అమ్మవారి దేవాలయాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు తగిన పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు జెటావత్ రవి నాయక్, గుమ్మల రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరావత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, ఆలేటి గిరిబాబు, గడి వేముల కృష్ణ, గుడేటి నర్సింహా, కేతావత్ చిన్న, మట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులు చేపట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 03** ఎంప్లాయిస్ యూనియన్ 2017 వేతన సవరణ బకాయిలు మరియు 2021 వేతన సవరణ బకాయిలు, లీవ్ ఎన్క్యాష్మెంట్ బకాయిలు, మరియు గ్రాట్యుటీ డిఫరెన్స్ తో పాటు ఇతర పెండింగ్ బకాయిలు చెల్లించాలని, 2013 నుండి చెల్లించాల్సిన పీఎఫ్ బకాయిలను కూడా తక్షణమే చెల్లించి రిటైర్డ్ కార్మికులకు అధిక పెన్షన్ వచ్చే విధంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు . రేపు జరగబోయే చలో బస్ భవన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఎంప్లాయిస్ యూనియన్ కు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు00

# గోవధ నిర్మూలన చట్టం తేవాలి

### - కామాఖ్య ఆలయ అయ్యగారు మంథని సతీష్



**మందమర్రి, ఆగస్టు 03,మీడియా టుడే.** గోమాతను జాతీయ జంతువుగా గుర్తించి దేశవ్యాప్తంగా గోవధ నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని శ్రీ కామాఖ్య దేవాలయం అయ్యగారు మంథని సతీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవధ నిర్మూలనకై గోమాత సంరక్షణకి గో రక్షక్ సమ్మేళనం ఆహ్వానం మేరకు ఈ నెల 5, 6, తేదీలలో ఢిల్లీలో జరిగే భారతదేశ గో సంరక్షణ సమ్మేళనానికి తెలంగాణ నుండి కామాఖ్య ఆలయం తరఫున గో సంరక్షణ బృందంతో కలిసి వెళ్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా గో సంరక్షణ జరగాలంటే గోవధను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అక్రమంగా గోవులను బంధించి కబేళాలకు తరలిస్తున్నారని, అక్కడి నుండి వాటి మాంసాన్ని ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 27వ తేదీన జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ద్వారా దేశ ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులకు 90 వేల సంతకాలతో కూడిన వినతిపత్రాలను పంపడం జరిగిందని చెప్పారు. గోమాతను రక్షించేందుకు చేపట్టిన ఉద్యమంలో భాగంగా మొదటి దశలో 40 కోట్ల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందులో ఇప్పటికే 22 కోట్ల సంతకాల ప్రతులను దేశ ప్రధానికి పంపామని వెల్లడించారు. మిగిలిన 18 కోట్ల సంతకాలను దేశవ్యాప్తంగా సేకరిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 27 వరకు గో రక్షణ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా నిర్వహిస్తామని, గోవధ నిర్మూలన కోసం ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గోమాత ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ సేన మంథని సతీష్ భవాని,రాజా శాక్తేయ,మనోజ్ శర్మ,సోమన్న,బోరిగం ముఖేష్,దోలే సురేష్,సబ్బని లక్ష్మీనారాయణ, దోలే హరికృష్ణ,కుమ్మరి ప్రతాప్,గంగాధరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డికి నివాళులు



**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ.** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజకీయ దురంధరుడు, మాజీ మంత్రి కీ.శే. ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,"ప్రజాసేవే పరమావధిగా భావించి, రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన మహనేత పురుషోత్తం రెడ్డి. వారి సేవలు, ఆశయాలు చిరస్మరణీయం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందటి అనంత రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్,జిల్లా ఓబీసీ సెల్ బత్తిని ఉప్పలయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,వివిధ గ్రామాల సర్పంచ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు,పిఎసిఎస్ డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ,ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు

## నేటి ప్రజావాణి కి 117 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ఆగస్టు 03 మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డిపిఓ 7, డి ఏం అండ్ హెచ్ ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్,

# ఆదిల్ పేట్ ఎర్ర చెరువు నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచాలి

## గతంలోనే 30 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన ప్రభుత్వం

## ఇరిగేషన్ రెవెన్యూ సంయుక్తంగా ఎర్ర చెరువు రిసర్వే చేయాలి



**మందమర్రి, ఆగస్టు 03,మీడియాటుడే.** మందమర్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న ఎర్ర చెరువు ఈ ప్రాంత రైతులకు ప్రధాన సాగునీటి ఆధారంగా నిలుస్తోందని బచ్చలి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, దిగువన ఉన్న రైతుల భూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం చెరువు ప్రక్కన ఉన్న 30 ఎకరాలకు పైగా పట్టా భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసిందని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతులకు తగిన పరిహారం చెల్లించి ఈ భూమిని కొనుగోలు చేయడం వెనుక ఉద్దేశం చెరువును విస్తరించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, వర్షాకాలంలో అధిక నీటిని నిల్వ చేసి సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం అని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే చెరువు దిగువన ఉన్న వందల ఎకరాల వ్యవసాయ భూములకు నీరు చివరి వరకు చేరి రైతులు ఎంతో ప్రయోజనం పొందేవారని అన్నారు. అయితే, చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆ 30 ఎకరాలకు పైగా భూమి ప్రస్తుతం మళ్లీ ఇతరుల ఆధీనంలోకి వెళ్లినట్లు, స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రజాధనం వెచ్చించి కొనుగోలు చేసిన భూమి తిరిగి ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి ఎలా వెళ్లిందనే విషయం పై సమగ్ర విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించి, పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, ఎలాంటి ఆక్రమణలు జరిగినా వాటిని తొలగించాలని ఆయన కోరారు. అలాగే రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు.ప్రభుత్వం గతంలో నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా ఎర్ర చెరువును ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, తద్వారా చెరువు దిగువన ఉన్న రైతుల పొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని బచ్చలి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ అంశంపై రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని పరిరక్షిస్తూ, ప్రజాధనానికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి మరియు నీటి వనరుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన తెలియచేశారు.

# ఫోర్జరీ సంతకాలతో మహిళల పేరిట లక్షల రుణాలు

# వివోఏపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:** చదువురాని నిరక్షరాస్య మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వారి అనుమతి లేకుండా సంతకాలను ఫోర్జరీ చేసి లక్షలాది రూపాయల రుణాలు తీసుకున్న ఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం గొల్లగూడెం గ్రామంలో వెలుగుచూసింది. ఈ అక్రమాలపై బాధిత మహిళా సంఘాల సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, గ్రామంలోని కనకదుర్గా, మహేశ్వరి, మల్లేశ్వరి, మల్లికార్జున, నల్లపోచమ్మ, సంతోషిమాత, వీర హనుమాన్, విజయలక్ష్మి తదితర మహిళా సంఘాలకు చెందిన సభ్యులు స్త్రీనిధిలో పొదుపు చేస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన వివోఏ ఆంజనేయులు తమకు తెలియకుండా, తమ సంతకాలను ఫోర్జరీ చేసి 2023లో భారీ మొత్తంలో రుణాలు పొందినట్లు ఇటీవల గ్రామ సమాఖ్య అధికారుల ద్వారా తెలిసిందని బాధితులు తెలిపారు. బురుజుకింది ఇందిర, సాదు పోచమ్మ, సాదు సునంద, గంగమ్మ, కుర్మ మానేమ్మ, కుర్మ పోచమ్మ, గొల్ల సాయమ్మ, సొంగ గంగమ్మ తదితర మహిళల పేర్లపై సుమారు రూ.18 లక్షల మేర రుణాలు తీసుకున్నట్లు వారు ఆరోపించారు. ఇందులో సీఐఎఫ్ (జ×ఖీ) వెలుగు గ్రామ సంఘం నిధుల రూ.3 లక్షలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తమ పేర్లపై తీసుకున్న రుణాలను వివోఏ ఆంజనేయులు వ్యక్తిగత అవసరాలకు దుర్వినియోగం చేశారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత బ్యాంకు ఖాతాల లావాదేవీలను పరిశీలించి, తమ పేర్లపై నమోదైన రుణభారాన్ని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

# బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్, ఆగస్టు 3:** బలమైన బాల్యం, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి తల్లి ప్రసవం జరిగిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, సంపూర్ణ పోషక విలువలు కలిగిన ఆహారమని తెలిపారు. శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి, వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు కనీసం ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలు అందించాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వయస్సు వరకు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లిపాలను కొనసాగించడం మంచిదని సూచించారు. తల్లిపాలు అందించడం ప్రతి శిశువు హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలని కోరారు. తల్లులు పోషకాహారం తీసుకోవడం ద్వారా శిశువులకు నాణ్యమైన తల్లిపాలు అందుతాయని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదుగుతారని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తల్లుల్లో విస్తృత అవగాహన కల్పించి ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా కృషి చేయాలని ఆమె సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డీసీహెచ్ఎస్ శివదయాల్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, ఏఎంఓ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణిలో 57 వినతులు స్వీకరణ - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడేఆగస్టు 3:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిశీలించి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్లు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 57 దరఖాస్తులు అందగా, వాటిలో భూ భారతి సంబంధితవి 14, పెన్షన్లకు సంబంధించినవి 7, హౌసింగ్‌కు సంబంధించినవి 6, ఇతర సమస్యలకు సంబంధించినవి 30 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.

# నిరుపేదవిద్యార్థిపృధ్విచరణ్‌కుఆర్థికచేయత అందించిన హిందీ ఉపాధ్యాయురాలు మాధవి లత



**నేలకొండపల్లి ఆగస్టు 3 మీడియాటుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని రాయిగూడెం ఉన్నత పాఠశాలలోగత సంవత్సరం10వతరగతి పరీక్ష ఫలితాల్లోనేలకొండపల్లిమండల స్థాయిలోలో తృతీయ స్థానం సాధించిన రాయిగూడెం ప్రభుత్వ పాఠశాలవిద్యార్థి కె. పృధ్వి చరణ్ కు పై చదువులు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో.రాయి గూడెంపాఠశాలలో హిందీఉపాధ్యాయిని వి.మాధవీ లత ఆ విద్యార్థి ఇంటర్ చదువుకు గాను సోమవారం పాఠశాల లో.80 వేలరూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు సుంతర మోని నాగార్జున, బెల్లంకొండ సత్యనారాయణ,జి రాజు,బి. నాగేశ్వరరావు, బి.తిరుమల ప్రసాద్,విద్యార్థి తల్లి తదితరులుపాల్గొన్నారు.

# నోటీసు ఇవ్వకుండా వ్యవసాయ విద్యుత్ నిలిపివేత

# ఏఈపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:** ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా వ్యవసాయ బోరు విద్యుత్ కనెక్షన్‌ను నిలిపివేసిన నర్సింగ్ విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చిత్తోజుపల్లి గ్రామానికి చెందిన రైతు కె. మల్లేశం సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె. మల్లేశం మాట్లాడుతూ, చిత్తోజుపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 266/43లో గత 50 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల నర్సింగ్ విద్యుత్ శాఖ ఏఈ ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా తమ వ్యవసాయ బోరు మోటార్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారని ఆరోపించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సాగు పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందని తెలిపారు. వెంటనే విద్యుత్ కనెక్షన్‌ను పునరుద్ధరించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సీను, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

## అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిద్దాం:

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి వేదిక ఏర్పాటు, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారిని ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రశంసాపత్రాల ప్రదానానికి శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.



**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

త్రిపురారం మండల కేంద్ర వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల సుధాకర్ రెడ్డి సతీమణి ధనలక్ష్మి గారి దశదిన కార్యక్రమం. ఈ దశదిన కార్యక్రమాలలో పాల్గొని,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి,పుష్పాంజలి ఘటించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. ఈ బాధిత కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్సీ గారితో పాటు నిడమనూరు మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ,త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ,జానకి రామయ్య చౌదరి, జానకి రామ్ రెడ్డి,కోటిరెడ్డి, న్యాయవాది.బైరం రవి (జార్జి రవి),చిట్టిపోయిన శ్రీను,రఘుపతి రెడ్డి, రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.



**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

త్రిపురారం మండల కేంద్ర వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల సుధాకర్ రెడ్డి సతీమణి ధనలక్ష్మి గారి దశదిన కార్యక్రమం. ఈ దశదిన కార్యక్రమాలలో పాల్గొని,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి,పుష్పాంజలి ఘటించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. ఈ బాధిత కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ గారితో పాటు నిడమనూరు మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ,త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ,జానకి రామయ్య చౌదరి, జానకి రామ్ రెడ్డి,కోటిరెడ్డి, న్యాయవాది. బైరం రవి (జార్జి రవి),చిట్టిపోయిన శ్రీను,రఘుపతి రెడ్డి, రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల నిర్మూలనకు కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపు



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:**

జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల (×అఋుంఅజవ చాశ్రీఅవఅ ఔవవఎం) గుర్తింపు, అవగాహన, నిర్మూలన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో పెరిగిన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను అధికారులు, సిబ్బందితో కలిసి గుర్తించి తొలగించారు. అనంతరం వాటి నిర్మూలనకు మద్దతుగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన “థంబ్స్ డౌన్” సంకేతాన్ని ప్రదర్శించి జీవవైవిధ్య పరిరక్షణకు తమ నిబద్ధతను చాటారు. ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలు వ్యవసాయ దిగుబడులను తగ్గించడం, సాగుభూములను ఆక్రమించడం, జలవనరులను దెబ్బతీయడం, స్థానిక వృక్షజాతులను నాశనం చేయడం, కార్చిచ్చుల ప్రమాదాన్ని పెంచడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలు చూపుతున్నాయని వివరించారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రజలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకో ఫాన్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ మాట్లాడుతూ, తెలంగాణలో విస్తరిస్తున్న ప్రధాన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో నిరంతరం గుర్తింపు, నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ఈకో ఫాన్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాన్ని అభినందిస్తూ జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల రహితంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల నిర్మూలనకు నిరంతరం కృషి చేయాలని, జీవవైవిధ్య పరిరక్షణ సందేశాన్ని సమాజంలోని ప్రతి వర్గానికి తీసుకెళ్లాలని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై సమీక్ష సమావేశం



**మీడియా టుడే, ఆగస్టు03/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సోమవారం రోజున భారతీయ కిసాన్ సంఘ్ మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి మండల పరిధిలో గల గ్రామాల రైతులు 150 మంది వరకు హాజరైనారు. ఈ సమావేశమునకు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పోకల యాదగిరి అధ్యక్షత వహించినారు. ఈ సమావేశమునకు ప్రధాన వక్తగా రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బౌరంపేట మల్లారెడ్డి విచ్చేసినారు. భారతీయ కిసాన్ సశీఘ్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు పన్యాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన భారతీయ కిసాన్ సంఘ్ సమస్యల పరిష్కారమునకు ఎన్నో విధాలుగా పోరాటం చేయుచు రైతులకు అండగా ఉంటూ సమస్యలు తీర్చుటకై ముందుండి పోరాటం చేయడం జరుగుచున్నదని అన్నారు. ఈ సమావేశమునకు మండల వ్యవసాయ శాఖ అధికారి మాధవిలత కూడా హాజరై రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించగలనని హామీ ఇచ్చినారు. ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యాయులు దంతూరి కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఐలేష్ కుమార్, ఆఫీస్ కార్యదర్శి రావి నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు పడమటి నరసింహారెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలోనే మోటకొండూరు మండల భారతీయ కిసాన్ సంఘ్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వేల్పుల శ్రీరాములుని, ఉపాధ్యక్షులుగా ఆకవరం ఎలక్షన్ రెడ్డి మరియు నల్ల మాస చంద్రమౌళిలను, ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి స్కైలాబ్ రెడ్డిని,కార్యదర్శిగా గండి పురుషోత్తం రెడ్డిని, మహిళా కార్యదర్శిగా కొమురెల్లి ప్రేమలతని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

### అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిద్దాం: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి వేదిక ఏర్పాటు, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారిని ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రశంసాపత్రాల ప్రదానానికి శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ‘సేవ్ మణుగూరు’ ఉద్యమ ఫలితమే పీకేఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్: ఏఐటీయూసీ

### - కార్మికులు, ప్రజలు, అన్ని వర్గాల ఐక్యతతోనే విజయం సాధ్యమైంది: వై. రాంగోపాల్

**మణుగూరు,ఆగస్టు3(మీడియాటుడే ):**

మణుగూరు పీకేఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం “సేవ్ మణుగూరు” ఉద్యమ విజయమని, ఈ ఘనత సింగరేణి కార్మికులు, మణుగూరు ప్రజలు, ఉద్యమానికి మద్దతుగా నిలిచిన అన్ని వర్గాలకే చెందుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ అన్నారు. మణుగూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2031 తర్వాత మణుగూరు ఏరియాలో సింగరేణికి భవిష్యత్తు లేదని యాజమాన్యం ప్రకటించిన తర్వాత కార్మికులు, స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పీకేఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ ఉద్యమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా అన్ని గనులు, విభాగాల వద్ద ధర్నాలు, నల్లబ్యాడ్జీలతో నిరసనలు, వినతిపత్రాల సమర్పణలు నిర్వహించామని, “సేవ్ మణుగూరు” నినాదంతో ప్రజలను చైతన్యపరిచామని చెప్పారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యాసంస్థలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజాసంఘాల సహకారంతో జూన్ 22, 23 తేదీల్లో రెండు రోజుల నిరాహార దీక్షలు, జూన్ 27న మణుగూరు బంద్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా నిరసనలు, జూలై 31న భారీ రాస్తారోకో నిర్వహించినట్లు వివరించారు. అలాగే కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పీకేఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి కేటాయించడం తెలంగాణ ఏర్పడిన తర్వాత వేలంపాట విధానంలో రాష్ట్రానికి దక్కిన తొలి బొగ్గు బ్లాక్ అని వై. రాంగోపాల్ పేర్కొన్నారు. ఈ విజయాన్ని తమదిగా చెప్పుకుంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరికాదని, ఇది ఏ ఒక్క పార్టీ లేదా వ్యక్తి విజయం కాదని స్పష్టం చేశారు. “ఈ విజయం సింగరేణి కార్మికులది, మణుగూరు ప్రజలది, వ్యాపార వర్గాలది, విద్యాసంస్థలది, మీడియాది, సేవ్ మణుగూరు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిది” అని అన్నారు. పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందనడానికి ఈ ఉద్యమమే నిదర్శనమని పేర్కొంటూ, ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ




ఏఐటీయూసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, ఆదేర్ల సురేందర్, గోలి గంగాధర్‌రావు, సివిల్ పిట్ సెక్రటరీ రత్నం శివకుమార్, గూడూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై జాప్యం వద్దు బాధితులకు సత్వర న్యాయం అందించాలి

### అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:**

ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం మెదక్ జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 2,000 మంది క్రీడాకారుల మధ్య నర్సంపేట విద్యార్థుల ప్రతిభ ”

### “ఒక బంగారు.. రెండు కాంస్య పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు ”

### “ ఎస్ కే . జానీ మాస్టర్ శిక్షణలో మెరిసిన విద్యార్థులు ”

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 3(మీడియా టుడే )**

ఖమ్మంలో నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో నర్సంపేట శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ప్రపంచ ఫునాకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ అనుబంధంతో, మహబూబ్ కరాటే స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఖమ్మంలోని టి ఎన్ జీ వో ఫంక్షన్ హాల్‌లో “సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ --2026” నిర్వహించారు. ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 2,000 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వరంగల్ జిల్లా నర్సంపేటలోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు, కరాటే శిక్షకులు ఎస్ కే . జానీ మాస్టర్ శిక్షణలో వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభను చాటారు. విద్యార్థుల పతకాల వివరాలు?? బంగారు పతకం :ఎం . చక్రాద్రి చారి -- 9 సంవత్సరాల బాలుర విభాగంలో కరాటే కటాస్ ప్రదర్శనలో గ్రూప్--1లో బంగారు పతకం సాధించాడు. అదే విధంగా గ్రూప్--2లో కాంస్య పతకం కూడా సాధించి సత్తా చాటాడు.?? కాంస్య పతకం :ఎం.చాణిక్య యాదవ్ కరాటే పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. వేదాన్షికి ఎల్లో బెల్ట్ ప్రదానంకరాటేలో ప్రతిభ కనబరిచిన కుమారి వేదాన్షికి శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ ఏ జి ఎం పద్మాకర్ సార్ చేతుల మీదుగా ఎల్లో బెల్ట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, ఎల్లో బెల్ట్ పొందిన వేదాన్షిని, కరాటే శిక్షకులు ఎస్ కే . జానీ మాస్టర్ను శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ ఏ జి ఎం పద్మాకర్, ప్రిన్సిపల్ అమర్నాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. నర్సంపేట శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ పేరును జాతీయస్థాయి కరాటే వేదికపై నిలబెట్టిన విద్యార్థులను, శిక్షకులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులను ఎంతగానో




ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ యాజమాన్యానికి కరాటే విభాగం తరఫున ఎస్ కే . జానీ మాస్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

### గ్రామస్తుల ఆందోళన.. విద్యాసంస్థలు మూసివేసి నిరసన

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. నిరసనలో భాగంగా మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కుక్కునూరు గ్రామానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. అలాంటి నిర్ణయం విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఇప్పటికే వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా, విద్యా సౌకర్యాల పరంగా మండల కేంద్రం అత్యంత అనుకూలంగా ఉంటుందని, అందువల్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తి మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేరే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు, మండల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో డిగ్రీ అడ్మిషన్లకు మరో అవకాశం

**దోస్త్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆగస్టు 11 వరకు నమోదు**

**ఆగస్టు 14న సీట్ల కేటాయింపు.. 18 వరకు సర్టిఫికెట్ల ధ్రువీకరణ**




**ఉప్పల్, ఆగస్టు 3 ( మీడియా టుడే ప్రతినిధి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ విడుదలైంది. ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ కోరారు.దోస్త్ కన్వీనర్ జె. విశ్వనాథ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, డిగ్రీ ప్రవేశాల కోసం ఆగస్టు 11 వరకు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఆగస్టు 12 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగనుండగా, ఆగస్టు 18 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌తో పాటు కళాశాలలో సర్టిఫికెట్ల ధ్రువీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది.ప్రవేశాలకు సంబంధించిన వివరాలు, సహాయం కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని, అలాగే 8686939844, 8985927019 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ దోస్త్ కోడ్: 12816 అని పేర్కొన్నారు.

# ముస్తఫా చికెన్ మార్కెట్ లో లక్కీ డ్రా

**ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్**



**మీడియా టుడే,ఆగష్టు 03/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ముస్తఫా చికెన్ మార్కెట్ లో ప్రతి నెల నిర్వహించే లక్కీ డ్రా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ పాల్గొని డ్రా తియడం జరిగింది.ఈ సందర్బంగా మొదటి బహుమతి వాషింగ్ మిషన్ నిది పాపా గెలుపొందారు. వారికి చైర్మన్ మరియు చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ముస్తఫా చికెన్ మార్కెట్ అధినేత శేక్ మీరా తెలిపారు. మరియు రెండవ బహుమతి ట్రాలీ బ్యాగ్ 5 మంది సోంత చేసుకున్నారు. 3వ బహుమతి బ్యాగ్ లు 10 మంది సోంతం చేసున్నారు.ఈ సందర్బంగా వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముస్తఫా చికెన్ మార్కెట్లో ప్రతి కిలో చికెన్ పై ఒక కూపన్ ఇవ్వడం జరుగుతుందనీ ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ జహంగీర్,అంగడి నాగరాజు,ఒమార్ చౌదరి, ఇర్షాద్, ఇందూరి, ఇబ్రహీం, హాఫిజ్, ఫరీద్, వెంకటేష్, అమీన్,మైమన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గంధ మల్ల బాలయ్య అకాల మరణం ఉద్యమకారులకు తీరని లోటు

**ఎస్.కె చాంద్ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు**



రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య ఆత్మ శాంతించాలని రామన్నపేట ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీల అధ్యక్షులు ఎస్ కె చాంద్ మాట్లాడుతూ గంధ మల్ల బాలయ్య అకాల మరణం చాలా బాధాకరమని 1969తొలి దశ ఉద్యమంలో వలిగొండ మండల కేంద్రం నుంచి కీలకపాత్ర వహించినారు.అనంతరం ఉద్యోగం చేస్తూ ఎన్నోసార్లు తన తెలంగాణ ఎందుకు రావాలి అని ఉద్యమాలు చేయడం జరిగినది. తెలంగాణ కోసం ఉద్యమం చేస్తూ పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేసినారు. అనంతరం నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరుగుతున్న తరుణంలో ప్రభుత్వాలు వచ్చినా గాని తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ప్రభుత్వాలు మరిచే తరుణంలో డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ ఉద్యమకారుల కోసం అనేక పోరాటాలు చేసినారు.నేడు ఆయన ఉద్యమకారుల నుంచి దూరం కావడం చాలా బాధాకరమని రామన్నపేట మండలం కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 1969 ఉద్యమకారుడు ఐలాపురం సోమయ్య,రామన్నపేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇమామ్, మండల నాయకులు వంగాల యాదయ్య,ఆళ్ల బాలకృష్ణ,గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో దామోదర్ రాజానర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం



**నిజామాబాదు ఆగష్టు 3 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, వైద్య సేవల విస్తరణ, అవసరమైన సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపాతిరెడ్డి , బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి , ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి , నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు సమస్యకు చెక్

**రూ.50 లక్షల పనులకు కమిషనర్ ఆమోదం**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో కీలక ముందడుగు**




**ఉప్పల్, ఆగస్టు 3 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ఏటా వర్షాకాలంలో నెలకొనే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన ప్రతిపాదనలకు జీహెచ్ఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. ఈ పనులకు సుమారు రూ.50 లక్షలు వెచ్చించనున్నారు.

**పూడికతో ఇబ్బందులు**

శాంతి గార్డెన్స్ వెనుక ఉన్న బాక్స్ డ్రెయిన్ పూర్తిగా పూడికతో నిండిపోవడంతో వర్షపు నీరు సక్రమంగా ప్రవహించక జాన్సన్ గ్రామర్ స్కూల్ పరిసరాల్లో తరచూ ముంపు సమస్య ఏర్పడుతోంది. దీంతో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పైప్‌లైన్ సామర్థ్యం పెంపు**

ఇప్పటికే నాలా డీసిల్టింగ్, ఒకటిన్నర అడుగుల పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.35 లక్షల ప్రతిపాదనలు సిద్ధం కాగా, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన మేరకు రెండు అడుగుల వ్యాసం కలిగిన పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు డ్రైనేజీ పనులను కూడా ప్రతిపాదనలో చేర్చారు. దీంతో మొత్తం వ్యయం రూ.50 లక్షలకు చేరుకుంది.

**త్వరలో పనుల ప్రారంభం**

కమిషనర్ ఆమోదం లభించడంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయితే జాన్సన్ గ్రామర్ స్కూల్ పరిసరాల్లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# గీతన్నల చైత్యన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు03: రామన్నపేట,ప్రతినిధి**
కల్లుగీత కార్మికుల హక్కులకై జరిగే గీతన్నల చైతన్య బస్సు యాత్ర ఆగస్టు 09 న రామన్నపేట మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కూనూరు మల్లేశం అధ్యక్షతన నేడు వెల్లంకి, సిరిపురం, ల్పనిగూడెం, అంబభావిగూడెం గ్రామాల్లో గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్ అవస్కరించారు.ఈ కార్యక్రమమునకు జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్ హాజరై ఆగస్టు 2 నుండి 18 వరకు మానుకోట నుండి ట్యాంక్ బండ్ వరకు కల్లుగీత అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కొనసాగుతుందని ఆ దిశలో భాగంగా ఆగస్టు 9 ఆదివారం రామన్నపేటకు వస్తున్న బస్సు యాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ జయప్రదం చేయాలని,వృత్తిలో ప్రమాదాలకు గురైన కార్మికులకు వెంటనే ఎక్స్ గ్రేసియా విడుదల చేయాలని,కల్లుగీత వృత్తి రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక విధానాలు రూపొందించి నిధులు కేటాయించాలని, కల్లుగీత కార్మికులకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని,గీత కార్మికులకు ప్రభుత్వ బీమా కల్పించాలని ,ప్రమాదంలో మరణించిన గీత కార్మికునికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, ఆసరా పెన్షన్ 4000 ,వికలాంగులు అయిన కార్మికునికి 6 వేల రూపాయలకు పెంచి పెన్షన్ ఇవ్వాలని,వృత్తి సామాగ్రి, భద్రత సామాగ్రి మరియు ద్విచక్రవాహనం ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



పాలెంస్వామి, తాటిపాముల మహేష్, తాటిపాముల శ్రీశైలం,తాటిపాముల నరేష ్,బంధారపు గోపాల్, కూనూరు గణేష్,గంగాదేవి అంజయ్య,గంగాదేవి సత్తయ్య,జమ్మయ్య, తాటిపాముల శ్రీకాంత్, తాటిపాముల ధనుంజయ్య, తాటిపాముల సంతోష, మంగ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉత్తమ్ పద్మావతి యువసేన



**నడిగూడెం, ఆగస్టు03(మీడియా టుడే)**
మైకు భద్రయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన గడ్డం మైకు భద్రయ్య కుటుంబానికి ఉత్తమ్ పద్మవతి యువసేన తరుపున కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో 5000 రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యం టెంటు సామాన్లకు కావాల్సిన ఆర్థిక సహాయం సోమవారం భద్రయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ ఉత్తమ్ పద్మావతి యువసేన తరపున 12 సంవత్సరాలుగా ఉన్నదాంట్లో కొంత పేదవారి కోసం తోచిన స్వచ్ఛంద సేవ సహాయక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు వారి వెంట గడ్డం లక్ష్మీనారాయణ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు గోపాల్ భారీ వెంకన్న విజయ్ సామద్ వంశీ దినేష్ శ్రీరామ్ శ్రీకాంత్ స్వామి కోటి శ్రీను వీరమ్మ సాలె పెద్ద వెంకన్న తదితరులు ఉన్నారు

# ఘనంగా మాజీ శాసనసభ్యులు ఉప్పు నూతుల పురుషోత్తం రెడ్డి 13వ వర్ధంతి




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అగస్టు 03: రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమరోద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ మాజీ మంత్రి రామన్నపేట మాజీ శాసనసభ్య ఉప్పునూతు ల పురుషోత్తం రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్,మొహమ్మద్ నాసర్,వనం విఠల్,వనం నరసింహ,సాల్వేర్ అశోక్, వనం చంద్రశేఖర్,గోదాసు శ్రీమన్నారాయణ,కేశవదాస్ వెంకటేశం,రాపోలు రాజశేఖర్,సైదాచారి, మొహమ్మద్ జానీ,ఆముద లక్ష్మణ్,రాఘవుల అనంత కుమార్,ఎర్ర నరసింహ, కొమ్ము నాగరాజు,గురజాల మహేష్ రెడ్డి,మేడి రాములు,లవణం ఉపేందర్,మేడి శంకరయ్య, మొహమ్మద్ అజార్, చొల్లేటి పాండురంగ చారి,బొడ్డు సైదులు,మాధవరావు, సింధియా,మేడి ధృవ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్ బాగాయత్‌లో వన మహోత్సవం




**ఉప్పల్, ఆగస్టు 3 (ప్రతినిధి):**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం (ఆగస్టు 4) ఉదయం 10 గంటలకు ఉప్పల్ బాగాయత్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటనున్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఒక్క మొక్క నాటి భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని పిలుపునిచ్చారు.

# మిమిక్రీతో మంత్రముగ్ధులను చేస్తున్న నర్సంపేట కళాకారుడు బాబర్ పాషా

**రాజకీయ నాయకులు.. సినీ హీరోల స్వరాలకు అచ్చుగుద్దినట్లు అనుకరణ।**

**వేదికలపై తనదైన శైలిలో అలరిస్తున్న ప్రతిభావంతుడు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 3 మీడియా టుడే న్యూస్ రిపోర్టర్**
మిమిక్రీ కళతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నర్సంపేటకు చెందిన బాబర్ పాషా. వివిధ రకాల స్వరాలను అవలీలగా అనుకరిస్తూ తన అద్భుతమైన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. రాజకీయ నాయకులు, సినీ హీరోలు, ప్రముఖులు, వివిధ వ్యక్తుల గొంతులను ఎంతో సహజంగా అనుకరిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఒకే వేదికపై విభిన్న స్వరాలను అనుకరిస్తూ తన మిమిక్రీ ప్రదర్శనతో నవ్వులు పూయించడమే కాకుండా ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు.

**గురువు నేరెళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ..**

మిమిక్రీ రంగంలో తన గురువు, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ గారి స్ఫూర్తితో బాబర్ పాషా ఈ కళలో తన ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుంటున్నారు. వేదికలపై మిమిక్రీ ప్రదర్శనలు ఇస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నారు.అదేవిధంగా వివిధ టీవీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ తన అద్భుతమైన మిమిక్రీతో బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఈవెంట్లలో పాల్గొంటూ తన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు.మిమిక్రీ కళపై ఉన్న ఆసక్తి, నిరంతర సాధనతో ముందుకు సాగుతున్న బాబర్ పాషా భవిష్యత్తులో మిమిక్రీ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కళాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

మీడియా టుడే

మంగళవారం, ఆగస్టు 4, 2026

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు.



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 3(మీడియా టుడే న్యూస్ )**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ గరికపాటి మోహన్ రావు గారు ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి గ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గరికపాటి మోహన్ రావు గారు, వారి మరణం నర్సంపేట నియోజకవర్గానికి, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలకు తీరని లోటని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. రాజకీయాలు వేర్వేరు అయినప్పటికీ, ప్రజాసేవే ప్రతి నాయకుడి ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఆయన, పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన గరికపాటి మోహన్ రావు గారు, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణ ప్రతాపరెడ్డి గారు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు గారు, బిజెపి నియోజకవర్గ నాయకులు పుల్లారావు గారు, మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ గారు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ మండల అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనిషి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంక దువ్వ రంజిత్, యువ మోర్చా నాయకులు, మండల పార్టీ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్ సోదరుడు బిట్లే పర్వతాలు మృతి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 3**
పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామానికి చెందిన బిట్లే పర్వతాలు ప్రమాదవశాత్తు కుంటలో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ప్రస్తుత పెద్దమందడి మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్ సోదరుడైన పర్వతాలు చేపల వేట కోసం కుంటలోకి వెళ్లగా, కాళ్లకు వల చుట్టుకోవడంతో బయటకు రాలేక నీటిలో మునిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం జగత్‌పల్లి గ్రామానికి చేరుకుని పర్వతాల పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదే గ్రామానికి చెందిన చవ్వ బాలమ్మ కూడా అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె పార్థివ దేహానికి సైతం మాజీ మంత్రి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు మాజీ మంత్రి వెంటగట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, జగదీశ్వర్ రెడ్డి, నాగన్న యాదవ్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, పలువురు , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 03, 2026**
జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, రెవెన్యూ సదస్సులు, సదాబైనామా తదితర భూ సమస్యలకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని, పరిష్కారం కాని వాటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని, ప్రజల వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. భూముల సర్వే, రీ-సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరిగేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహమూర్తి, తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లో కాపర్ చోరీ.. రైతులకు సాగునీటి కష్టాలు!

**20 రోజులుగడిచినా పట్టించుకోని అధికారులు.. పేస్--2పై బీజేపీ నేతల ఆగ్రహం**

**వారం రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి.. లేకుంటేఆందోళనలు: రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య**



**- చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 3**
చిన్నంబావి: లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఉన్నా రైతులకు సాగునీరు అందని పరిస్థితి.. మరోవైపు కీలకమైన పంప్‌హౌస్‌లో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్లు చోరీ అయినా అధికారులు పట్టించుకోని వైనం.. దీంతో చిన్నంబావి మండలంలో సాగునీటి సమస్య మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. పెద్దమారూర్ గ్రామ సమీపంలోని చిన్నమారూర్ పేస్--2 పంప్‌హౌస్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్లను అపహరించి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని బీజేపీ నాయకులు మరోసారి పరిశీలించి పరిస్థితిని తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్ తొలగించి కాపర్ వైర్లు చోరీ చేయడం సాధారణ ఘటన కాదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని డిమాండ్ చేశారు. కీలకమైన పంప్‌హౌస్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్లే ఇలాంటి ఘటనలకు అవకాశం ఏర్పడుతోందని ఆరోపించారు.

**'20 రోజులు అవుతున్నా.. స్పందన ఏదీ?'**
రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గతంలో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నేడు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. ఒకవైపు కృష్ణా నదిలో నీటి లభ్యత ఉన్నప్పటికీ, మరోవైపు పంప్‌హౌస్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు పని లేకపోవడంతో రైతులు నీటిని వినియోగించుకోలేని దుస్థితినెలకొందన్నారు. పేస్--2లో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరిగి దాదాపు 20 రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయకపోవడం అధికారుల పనితీరుపై బిజెపి నాయకులు మండిపడ్డారు. సమస్యను అధికారుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు రాజకీయ ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. పంప్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణపై కురువ చిన్న మల్లయ్య. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం దురదృష్టకరమన్నారు. చోరీకి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన సామగ్రిని రక్షించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పంప్‌హౌస్‌ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

**'నీళ్లు వచ్చినా రైతుల పొలాలకు వెళ్లే పరిస్థితి లేదు'**
ప్రస్తుతం కృష్ణా నదిలో నీరు అందుబాటులోకి రావడంతో రైతుల్లో ఆశలుచిగురించాయని, అయితే పేస్--2లో ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోవడంతో ఆ నీటిని ఎత్తిపోసే పరిస్థితి లేకుండా పోయిందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఒకవైపు పంటలకు నీరు అవసరమైన సమయంలో ట్రాన్స్ఫార్మర్లు పనిచేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పేస్--1 మోటార్లను త్వరలో ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, పేస్--2 పరిస్థితి ఏమిటనే దానిపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు లేకుండా, కాల్వల మరమ్మతులు చేపట్టకుండా లిఫ్ట్ పథకం ద్వారా రైతులకు నీరు ఎలా అందిస్తారని ప్రశ్నించారు.

**భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి**
వర్షాలు సరిగా లేకపోవడం, ఎలినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని నాయకులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు వ్యవసాయ బోర్లు సైతంఅడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ ద్వారా సాగునీటిని అందిస్తే పంటలకు నీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. చిన్నంబావి మండలంలోని 6 ఎకరాల వ్యవసాయ భూములకు ఈ లిఫ్ట్ పథకం కీలకమని, అలాంటి పథకాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పథకాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**'అధికారంలో ఎవరున్నా రైతుల సమస్యలు పరిష్కరించాలి'**
నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరిగిన వెంటనే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా రైతులకు సాగునీరుఅందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు....

# సంక్షేమ వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**అదనపు కలెక్టర్ వి.భుజంగరావు**

**నిజామాబాదు ఆగస్టు 3 (మీడియా టుడే ప్రతినిధి):**
సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ విద్యా సంస్థల అధికారులు, నిర్వాహకులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష జరిపారు. ఇటీవల పలు హాస్టళ్ళు, గురుకులాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సమయంలో నిర్వహణపరమైన లోపాలు తన దృష్టికి వచ్చాయని, తక్షణమే వాటిని సరిదిద్దుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు డైట్ సమకూర్చాలని సూచించారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు నాణ్యమైన, తాజా కూరగాయలు, పండ్లు, మాంసాహారం సరఫరా చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా నాసిరకం వస్తువులు, చికెన్, మటన్ వంటివి సరఫరా చేస్తే వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో అలసత్వం వహిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిబంధనలు పాటించని కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేసి, కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని హాస్టళ్ళు, గురుకులాల నిర్వాహకులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులు, ఆర్.సీ.ఓ లు క్రమం తప్పకుండా విద్యా సంస్థలను సందర్శిస్తూ,



నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఈ.ఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి

**సిరిపురం గ్రామానికి విజయవాడ హైవే పెద్ద కాపర్తి నుండి మరియు వెలిమినేడు నుండి బీటీ రోడ్లు వేయాలి**

**తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 03: రామన్నపేట,ప్రతినిధి**
హైదరాబాద్‌కు కేవలం 60 కిలోమీటర్ల దూరంలో, విజయవాడ జాతీయ రహదారికి పెద్దకాపర్తి ద్వారా 6 కిలోమీటర్లు, వెలిమినేడు ద్వారా 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిరిపురం గ్రామానికి ఇప్పటికీ బీటీ రోడ్లు లేకపోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దకాపర్తి నుండి సిరిపురం రహదారితో పాటు వెలిమినేడు నుండి సిరిపురం ద్వారా ఇంద్రపాలనగరం వరకు రహదారులను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలను , అధికారులను , ప్రజాప్రతినిధులను కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని అన్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజల సమస్య మాత్రం అలాగే కొనసాగుతుండటం విచారకరమని పేర్కొన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు,తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రత్యేక చొరవ తీసుకుని,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, వెంటనే బీటీ రోడ్లను మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిరిపురం గ్రామం వ్యవసాయం తర్వాత చేనేత వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన గ్రామమని, ఈ రహదారులు పూర్తయితే సిరిపురం మాత్రమే కాకుండా పరిసర గ్రామాల ప్రజలకు ఉపాధి, ఉపాధి ఆధారిత వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. హైవే మీదుగా ప్రయాణించే ప్రయాణికులు సులభంగా సిరిపురం గ్రామానికి చేరుకునే అవకాశం కలుగుతుందని,తద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా మారి చేనేత పరిశ్రమతో పాటు ఇతర మార్కెట్ విస్తరించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. అభివృద్ధికి రహదారులే పునాది. సిరిపురం ప్రజల దశాబ్దాల నాటి ఈ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే నెరవేర్చి బీటీ రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలపాలని రాపోలు నరసింహా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్,తెలంగాణ టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం,రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం,పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు,సిరిపురం గ్రామపంచాయతీ మాజీ సభ్యులు సాయిని శేఖర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# బాబా నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన**

**అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎమ్మెల్యే వ్యాఖ్య**

**ఉప్పల్, ఆగస్టు 3 (మీడియా టుడే ప్రతినిధి):**
~చారం డివిజన్ పరిధిలోని బాబా నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సైజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, పోగుల వెంకటరమణారెడ్డి, నమిలికొండ భూపాల్ రెడ్డి, టేకులపల్లి రామచందర్, జక్రిపోతుల భాస్కర్, మంగోలి శివ, హరిప్రసాద్, ఉబేద్, ఉప్పల సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, ఊట్కూరు రాజేష్ గౌడ్, కొత్త విజయచందర్, సుగుణాకర్, రోహిత్,



పొన్నాల మహేందర్, పొన్నాల మూర్తి, పొన్నాల రాజు, హాజీ బాబా, జబ్బర్, కందుల రాజు, సదినేని సాయి, భూపతి అశోక్, మేడల ప్రేమ్ కుమార్ గౌడ్, సాయిబాబా చారి, ఎల్లేష్, గజ్వేల్ శ్రీనివాస్, మల్లికార్జున్ గౌడ్, కె. రామకృష్ణారెడ్డి, లడ్డు శివ, ఇరకల రాజు, ఈశ్వర్ గౌడ్, యూసుఫ్, ఐలయ్య యాదవ్, పీరు నాయక్, సి. వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు స్వాగతం పలికి అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. అవసరమైతే దీనికి ఫోటో క్యాప్షన్ మరియు బాక్స్ ఐటమ్ కూడా ఈనాడు శైలిలో సిద్ధం చేస్తాను.

## జిల్లా ప్రజావాణితోపాటు, సీఎం ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 3**



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచారమివ్వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు వచ్చాయి నేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా పూర్తి కమిటీ ప్రకటింపు

### మెదక్ జిల్లాలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యం:

### జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా పూర్తి కమిటీని సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్ల జనార్ధన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఓబీసీలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. సమాజంలో ఓబీసీలకు సముచిత గౌరవం కల్పిస్తున్న ఏకైక పార్టీ బీజేపీయేనని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, రాబోయే రోజుల్లో మెదక్ జిల్లాలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్, రాష్ట్ర నాయకులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, జిల్లా కార్యదర్శులు కల్కి నాగరాజు, సాదుల అశోక్, మాజీ ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, నల్లాల విజయ్, ఎంఎల్ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ గౌడ్, జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ బిక్షపతి, నాగేష్ గౌడ్, సీనియర్ నాయకులు లోకేష్, అల్లం మధు, అంకం శ్రీను, సర్పంచులు యాదగిరి, రమేష్, చంద్రయ్యతో పాటు బీజేపీ జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, ఆగస్టు 3:**





పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి పట్ల వైద్యులు, సిబ్బంది ప్రేమపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విధుల్లో సమయపాలన పాటిస్తూ నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రికి నూతనంగా విధుల్లో చేరిన వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందించి, తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవేజ్, అశోక్, ఇమ్రోజ్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ మోహన్‌తో పాటు వైద్యులు డాక్టర్ శుభాంగి, డాక్టర్ ప్రణయ్ హర్షవర్ధన్, డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కుంభి గ్రామ సమస్యలపై అధికారులను నిలదీసిన సర్పంచ్ హల్దే విజయ్

- విద్యుత్ స్తంభాల కొరతతో ప్రజలు ప్రాణభయంతో జీవనం.
- మిషన్ భగీరథ అధికారుల తీరుపై సర్పంచ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం.
- సమాచారం లేకుండా గ్రామాల పర్యటనలపై ఐసీడీఎస్ అధికారులకు ప్రశ్నల వర్షం



**భైంసా ఆగస్టు 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అధ్యక్షతన, ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కుంభి గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ మాట్లాడుతూ తమ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా గ్రామంలోని ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు కు మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడూ కింద పడిపోతుందో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. ప్రజలకు సమయానికి తాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో విద్యుత్ సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. 12 విద్యుత్ స్తంభాలు అవసరమని ప్రతిపాదిస్తే కేవలం 6 స్తంభాలనే విద్యుత్ శాఖ అధికారులు మంజూరు చేశారని, దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఇళ్లకు వెళ్లే సర్వీస్ వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే మిగిలిన విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. అదేవిధంగా ఐసీడీఎస్ శాఖ అధికారుల పనితీరుపై కూడా సర్పంచ్ హల్దే విజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలించకుండా కేవలం రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోవడం సరైన విధానం కాదని ప్రశ్నించారు. గ్రామాల్లో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చాలని సూచించారు. గ్రామాల నుంచి వచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వగా, సమావేశం అనంతరం పలు అభివృద్ధి అంశాలపై చర్చ కొనసాగింది.

## వేణుకుమార్ కుటుంబానికి నామ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం

### -దయచేసి నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడొద్దు - మాజీ ఎంపీ నామ విజ్ఞప్తి

### -బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మాజీ ఎంపీ నామను అభినందించిన యువత



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు జీ. వేణుకుమార్ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆస్పత్రికి వెళ్లి వేణుకుమార్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే. పరామర్శ సందర్భంగా వేణుకుమార్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న నామ చలించిపోయి తన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల రూపాయలు సోమవారం మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ట్రస్ట్ ప్రతినిధి కనకమేడల సత్యనారాయణ చేతుల మీదుగా వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం వేణుకుమార్ నాయనమ్మకు ధైర్యం చెబుతూ "నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చిన నామ, చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ పరామర్శించిన మరుసటి రోజే ఆర్థిక సాయం అందించడం విశేషం. క్లిష్ట సమయంలో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని నామ పేర్కొన్నారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, నిరుద్యోగ యువత ధైర్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి వెంటనే ఆర్థిక సహాయం అందించిన నామకు వేణుకుమార్ కుటుంబ సభ్యులు, నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు.

**వేణుకుమార్ ఒక్కడి సమస్య కాదు.. లక్షలాది నిరుద్యోగుల ఆవేదన: కమల్‌రాజు**

ఈ సందర్భంగా కమల్‌రాజు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోందని విమర్శించారు. 31 నెలల పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. వేణుకుమార్ ఆత్మహత్యాయత్నం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని, నిరుద్యోగులు పడుతున్న వేదనకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేణుకుమార్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు వారి నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, వేణుకుమార్ కోలుకున్న అనంతరం అతనికి అవసరమైన కోచింగ్‌తో పాటు ఇతర అవసరాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే గ్రూప్స్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం వేణుకుమార్ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నిరుద్యోగుల సమస్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్‌రావు, గడ్డం వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, పెనుగొండ కొండలు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు, బీఆర్ఎస్ యువజన నాయకులు రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవికుమార్, షారుఖ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌పై జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### - పెండింగ్ కేసుల సత్వర పరిష్కరించాలి

### - ప్రజలకు వేగవంతమైన సేవలందించాలని అధికారులకు ఆదేశించిన ఎస్పీ.



**నిర్మల్ ఆగస్టు 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ శాఖ ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల దర్యాప్తు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రజల ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రికార్డు గది, మాల్ఖానా, ఇతర విభాగాలను పరిశీలించిన ఎస్పీ, స్టేషన్ నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం వివిధ రిజిస్టర్లు, అధికారిక రికార్డులను తనిఖీ చేసి, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో సాక్ష్యాధారాలను పటిష్టంగా సేకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన చూపి, ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టబద్ధంగా పరిష్కరించాలని చెప్పారు. నిర్మల్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, నేరాల నివారణకు రాత్రి, పగలు పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, ప్రజల్లో భద్రతా భావన పెంచే విధంగా పోలీసులు అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలం అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి పోలీసు అధికారి ప్రజా మిత్ర పోలీసింగ్ భావనతో పని చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నిజాయితీ, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తే పోలీసులపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో శ్రీనివాస్, సమ్మయ్య, ఎస్ఐలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ పర్యటనతో పోలీస్ స్టేషన్ సిబ్బంది అప్రమత్తమై, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

### తల్లిపాలే శిశువుకు తొలి టీకా -- సీడీపీఓ సీతారాములు



**ఏటూరునాగారం, ఆగస్టు 3 (మీడియా టుడే):**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని ఆకులవారి ఘనపురం అంగన్వాడీ సెంటర్-2లో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం అవసరంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం సీడీపీఓ సీతారాములు మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలే శిశువుకు సహజ రక్షణ కవచమని, అనేక రకాల అంటువ్యాధులు, అనారోగ్య సమస్యల నుంచి బిడ్డను కాపాడడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. జననం నుంచి తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహారం అవసరం లేదని వివరించారు. ఆరు నెలల తర్వాత పోషక విలువలు కలిగిన అదనపు ఆహారం ప్రారంభించినప్పటికీ, రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించాలని తల్లులకు సూచించారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా, తల్లి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం శిశు సంరక్షణ, పరిశుభ్రత, సమతుల్య పోషకాహారం, చిన్నారుల ఎదుగుదలపై తల్లులతో చర్చ నిర్వహించి పలు సూచనలు అందించారు. తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అనూష, వసంత, అంగన్వాడీ టీచర్లు వసంత, సుధా, భవాని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, ఆగస్టు 4, 2026

# బాబా నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**నాచారం అభివృద్ధికి మరో ముందడుగు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి నూతల కంటి రాజు కృతజ్ఞతలు**



**ఉప్పల్, ఆగస్టు 3 ( మీడియా టుడే ప్రతినిధి):** నాచారం 21వ డివిజన్ పరిధిలోని బాబా నగర్ బస్తీలో నూతన భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడం హర్షణీయమని నాచారం 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతల కంటి రాజు తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాచారం అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సేవే తమ ధ్యేయమని పేర్కొన్న ఆయన, రానున్న రోజుల్లో డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం పూర్ణాహుతిలో ఎమ్మెల్యే కసిరెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 03**

జూలై 19 నుంచి 15 రోజులపాటు వైభవంగా నిర్వహించిన శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం సోమవారం పూర్ణాహుతి మహోత్సవంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకక్షేమం, రాష్ట్ర ప్రజల సుఖశాంతి, సమృద్ధి కోసం నిర్వహించిన ఈ మహాయాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోదరి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, పట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన పూర్ణాహుతి మహోత్సవంతో 16 రోజుల మహాయాగం వైభవంగా ముగిసింది.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ్ ఉపాధ్యక్షుడిగా దారా ధీరజ్ బాధ్యతల స్వీకారం

**కొత్తగూడెం ఆగస్టు 3 వినోద్ మీడియా టుడే**



ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన దారా ధీరజ్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని లకిడికాపూల్ వాసవి సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరాపు అనిల్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కోశాధికారి పవన్ దారా ధీరజ్‌కు మెమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారా ధీరజ్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య యువతను సంఘటితం చేయడం, సామాజిక సేవా కార్య క్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు ధారా రమేష్, మహిళా విభాగ్ కార్యదర్శి ధారా సుభాషిని, రామభద్రం, పెండ్యాల విజయభాస్కర్, చారుగుండ్ల లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొని దారా ధీరజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ఆర్యవైశ్య నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు10న జరిగే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు03:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంక్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కక్కిరేణి గ్రామంలో కార్మికులతో కలిసి జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమం ప్రజలకు పోరాట స్ఫూర్తిని, ఐక్యతను అందించిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు ప్రజల హక్కుల పరిరక్షణ, కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కర్మిక వర్గ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న "జైల్ భరో" కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు,మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా,వర్గ సంఘాల నాయకులు కన్నెబోయిన యాదయ్య,వేముల సైదులు,గ్రామ కార్మికులు బడే సత్తయ్య,కోట వెంకన్న,కిన్నెర రమేష్,కట్ట భిక్షం,నర్సింహ,యశోద తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల, యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**వైద్య కళాశాల పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి**

**-హాస్టళ్లు సెప్టెంబర్‌లో, అడ్మిన్ బ్లాక్ అక్టోబర్‌లో, అన్ని పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి**

**-వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (షెడ్యూల్) సిద్ధం చేయాలని సూచించారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్, అంతర్గత రహదారులు పూర్తి చేయాలని, అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు నిరంతరం ఫాలోఅప్ చేసి త్వరితగతిన ఆమోదాలు పొందాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణాన్ని సెప్టెంబర్ 1 నాటికి పూర్తి చేయాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహతో టెలిఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల పూర్తి కోసం అదనంగా రూ. 64 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని, ప్రధానంగా విద్యుత్, మౌళిక సదుపాయాల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నిధులు మంజూరైతే పూర్తి చేసి కళాశాలను ప్రారంభించే అవకాశం ఉంటుందని వివరించారు. ముందుగా గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని, సెప్టెంబర్‌లో హాస్టళ్ల నిర్మాణం, అక్టోబర్‌లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ పనులు పూర్తి చేసి, డిసెంబర్ చివరి నాటికి అన్ని నిర్మాణాలను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటిలోగా అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా కలెక్టర్, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వైద్య కళాశాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, మొత్తం 17 బ్లాకులు, పేరెంట్స్ లాంజ్, కిచెన్, డైనింగ్ హాల్‌తో పాటు అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైద్య శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం భారతీయ సంస్కృతి గొప్ప వారసత్వం

**ప్రజలకు చేరవేయడం గొప్ప సేవ సుగుణ రావు**

**పివిఎంఎస్ భద్రాద్రి జిల్లా కన్వీనర్‌గా సుగుణారావు**



**కొత్తగూడెం,ఆగస్టు 3: వినోద్ మీడియా టుడే**

భద్రాద్రి కొత్తగూడెం లోని ఆయుర్వేదం పై పట్టు సాధించిన సుగుణ రావు పారంపర్య వైద్య మహాసంగం పీవీఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా ప్రముఖ ప్రకృతి వైద్యులు సుగుణారావు నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడలో ఉన్న పీవీఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నిరంతర వైద్య విజ్ఞాన సదస్సు సందర్భంగా జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి సంఘం అధ్యక్షులు సర్జన్ రమేష్, రాష్ట్ర అధ్యక్షులు యాత్రి మహర్షి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్, భానుప్రసాద్, కోశాధికారి అరుణ, విద్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణారావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న పారంపర్య, అనువంశిక వైద్యులను గుర్తించి వారికి తగిన గుర్తింపు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పారంపర్య వైద్య విధానాల పరిరక్షణ, అభివృద్ధి కోసం సంఘంతో కలిసి సమిష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు. సుగుణారావు నియామకాన్ని పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, ప్రకృతి ఆశ్రమం సభ్యులు దశరథ్ రజ్వా, యల్లండి పూర్ణచందర్ రావు, రావి లక్ష్మీ, శోభారాణి, సాగర్, శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# చుంచుపల్లి మండలంలోని ప్రముఖ గ్రామపంచాయతీలో 'చిన్న సార్' హవా..?

**ప్రజల సమస్యలకు పరిష్కారం కార్యాలయాల్లో దొరకాలి వ్యక్తుల గడప వద్ద కాదు ?**

**గ్రామ పరిపాలన పారదర్శకంగా ఉండాలి వ్యక్తుల ఆధీనంలో కాదు**

**చుంచుపల్లి, ఆగస్టు 3: వినోద్ మీడియా టుడే**

చుంచుపల్లి మండలంలోని ఓ ప్రముఖ గ్రామపంచాయతీలో అధికారిక హోదా లేని ఓ వ్యక్తి ప్రభావం అధికమైందనే ఆరోపణలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవలు కూడా ఆ వ్యక్తి ప్రమేయం లేకుండా జరగడం లేదని కొందరు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానికుల వాదన ప్రకారం, గ్రామపంచాయతీ కార్యాలయం, ఇతర ప్రభుత్వ శాఖల్లో జరిగే అనేక పనులపై ఆ వ్యక్తి ప్రభావం ఉందని, అధికారులు కూడా పరోక్షంగా ఆయన సూచనల మేరకే వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. రేషన్ కార్డులు, విద్యుత్ కనెక్షన్లు, ఇంటి నంబర్లు, సంక్షేమ పథకాల దరఖాస్తులు, గ్రామాభివృద్ధి పనులు, స్థలాలకు సంబంధించిన అంశాల్లో కూడా ఆయన జోక్యం ఉందని ఆరోపిస్తున్నారు. కొంతమంది గ్రామస్థుల కథనం ప్రకారం, అధికారులను నేరుగా కలిస్తే "ముందు చిన్న సార్‌ను కలిసి రండి" అనే సమాధానం వస్తోందని చెబుతున్నారు. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నా అసలు నిర్ణయాలు ఎవరు తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని అంటున్నారు. ఇంకా కొందరు గ్రామస్థులు, ప్రభుత్వ సిబ్బందిపై కూడా ఒత్తిడి తెస్తున్నారని, పారిశుధ్య కార్మికులను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమ అభ్యర్థనలను ప్రశ్నించిన వారిపై అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడుతున్నారని కూడా కొందరు చెబుతున్నారు. ఈ ఆరోపణలను స్వతంత్రంగా ధృవీకరించడం కాలేదు. మరోవైపు, ప్రభుత్వ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేసిన విషయాలు కూడా తక్షణమే ఆ వ్యక్తికి తెలిసిపోతున్నాయనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. దీంతో ప్రజలు చేసిన ఫిర్యాదుల గోప్యత, ప్రభుత్వ వ్యవస్థ పారదర్శకతపై సందేహాలు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక స్పందన ఇంకా




అందుబాటులో లేదు. ఈ పరిస్థితులపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి,ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. చుంచుపల్లి గ్రామపంచాయతీ పై ప్రత్యేక కథనాలు

# గ్రామాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయండి -పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 3 :**

పటాన్ చెరు , గుమ్మడిదల మండల పరిధిలోగల గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు , గుమ్మడిదల మండలాల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, పిఆర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామని తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పరిష్కారానికి నోచుకోని సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే.. పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తే. రాబోయే పది రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. దీని ద్వారా ప్రతినెల గ్రామపంచాయతీకి ఆదాయం లభిస్తుందని తెలిపారు. భానూరు, క్యాసారం, నందిగామ గ్రామపంచాయతీల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని ఆదేశించారు. గుమ్మడిదల మండల పరిధిలోని అనంతరం, కానుకుంట, నూతనకల్, కొత్తపల్లి, తదితర గ్రామాల పరిధిలో అంతర్గత రహదారుల నిర్మాణానికి హ్యామ్ ద్వారా నిధులు మంజూరయ్యాయని.. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు డిఈ దీపక్ తెలిపారు. టెండర్లు పూర్తి చేసిన పనులు ప్రారంభించక పోతే.. సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు యాదగిరి, ఉమాదేవి, పిఆర్ డిఈ దీపక్, ఎంపీఓ హరిశంకర్ గౌడ్, ఏఈ శశిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గోలిగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 3**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ టీచర్ వై పుణ్యావతి నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు మెంబర్స్ పిన్నింటి ఉమారాణి ఆశా వర్కర్ సిహెచ్ అచ్చమ్మ గర్భిణీలు బాలింతలు హాజరు కావడం జరిగింది. తల్లి గర్భం దాల్చిన నుండి తొమ్మిది నెలల వరకు సమతుల ఆహారము తీసుకోవాలని డెలివరీ అయిన వెంటనే తల్లి నుండి వచ్చే పాలు ముర్రుపాలు అంటారు ఆ పాలు బిడ్డకు గంటలోపు పట్టేయాలి ఆ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది అని తల్లులకు వివరించడం జరిగింది.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**




**నిర్మల్ కలెక్టరేట్:( మీడియా టుడే) ఆగస్టు 03, 2026**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ పనులపై నిర్లక్ష్యం ఎందుకు?

**మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్‌ల డిమాండ్**



**జగదేవపూర్: ఆగస్టు 4, (మీడియా టుడే**

జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్, తిగుల్, పీర్లపల్లి గ్రామాల ఎస్సీ కాలనీల్లో సబ్‌ప్లాన్ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు, తిగుల్ సర్పంచ్ రజిత పరుశురాం, పీర్లపల్లి సర్పంచ్ ఓంప్రకాశ్ జిల్లా ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళితుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన ఎస్సీ--ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. సబ్‌ప్లాన్ నిధులు ఇతర కార్యక్రమాలకు మళ్లించకుండా, గ్రామాల్లో మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడంతో పనులు నిలిచిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తిమ్మాపూర్, తిగుల్, పీర్లపల్లి గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సబ్‌ప్లాన్ పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సమన్వయం చేసి వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. సమస్యను పరిష్కరించకపోతే దళితులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# పిట్లంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వినియోగం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా ఆగస్టు 3**



పిట్లం గ్రామపంచాయతీ పరిధిలోని నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వేశారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ సాయన్న స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సాయన్న మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల లార్వా నశించేందుకు ఆయిల్ బాల్స్ వినియోగిస్తున్నట్లు వివరించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

# అమీన్‌పూర్ పోలీసుల చాకచక్యం

**అంతర్రాష్ట్ర ఏటీఎం మోసగాళ్ల ముఠా అరెస్ట్**

**ఆరుగురు నిందితులు అరెస్ట్ -- 130 ఏటీఎం కార్డులు, రెండు స్వైప్ మిషన్లు, మూడు ఆటోలు, రూ.27,230 నగదు స్వాధీనం -- మరో ఇద్దరు పరారీలో**



**అమీన్‌పూర్, ఆగస్టు 3 (మీడియా టుడే):** ఏటీఎం కేంద్రాల్లో అమాయకులు, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అమీన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో లిషాజాద్ అలియాస్ సాజ్జు (19), అజ్రుద్దీన్ (25), మహ్మద్ వసీమ్ (25), సాకిబ్ (28), మహ్మద్ అస్ఫాక్ ఖాన్ (25), మహ్మద్ జాఫర్ (20)లిలను అరెస్ట్ చేయగా, సొహైల్, ముబారక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 27న కిష్టారెడ్డిపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి లావాదేవీ చేస్తున్న సమయంలో ఇద్దరు నిందితులు సహాయం చేస్తామని నమ్మించారు. అనంతరం అతని ఏటీఎం కార్డును చాకచక్యంగా మార్చి, పిన్ నంబర్ తెలుసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరుసటి రోజు బాధితుడి ఖాతా నుంచి రూ. 65,400 నగదు అక్రమంగా విత్‌డ్రా అయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు ఏటీఎం కేంద్రాల వద్ద ఒంటరిగా వచ్చే వ్యక్తులను, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని సహాయం చేస్తున్నట్లు నటించి వారి పిన్ నంబర్లు తెలుసుకోవడం, అసలు ఏటీఎం కార్డుకు బదులుగా మరో కార్డును ఇవ్వడం, అనంతరం దొంగిలించిన కార్డులతో వివిధ ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రా చేయడంతో పాటు పీఓఎస్ (స్వైప్) మిషన్ల ద్వారా కొనుగోళ్లు చేసి మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. పోలీసులు నిందితుల వద్ద నుంచి 130 ఏటీఎం కార్డులు, రెండు భీమ్ యూపీఐ పీఓఎస్ (స్వైప్) మిషన్లు, మూడు ఆటోరిక్షాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ. 27,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, గతంలో హైదరాబాద్, సైబరాబాద్, పరిసర ప్రాంతాలతో పాటు హర్యానాలోనూ ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును ఛేదించిన అమీన్‌పూర్ పోలీసు అధికారులు, సిబ్బందిని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అభినందించారు. ఏటీఎం కేంద్రాల్లో అపరిచితుల సహాయం తీసుకోవద్దని, ఏటీఎం పిన్‌ను ఎవరికీ చెప్పవద్దని, కార్డును ఇతరులకు ఇవ్వవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# కోడకండ్ల, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి 3.35 కోట్ల నిధులు మంజూరు



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే ఆగస్టు 03:**

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని రైతులకు ఆధునిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను పలు మార్లు కలిసి, మార్కెట్ యార్డుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేయడంతో పాటు నిధుల కోసం నిరంతరం కృషి చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టుదల, ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కోడకండ్ల మరియు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి పనులకు మొత్తం రూ. 3.35 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. కోడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 2.43 కోట్లు మంజూరవగా, మార్కెట్ యార్డులో భారీ కవర్డ్ షెడ్ నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, ఆర్.ఓ. ప్లాంట్‌తో కూడిన గది నిర్మాణం, దేవరుప్పుల సబ్ మార్కెట్ యార్డులో నాబార్డ్ గోదాం చుట్టూ పాక్షిక ప్రహరీ గోడ నిర్మాణం వంటి కీలక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 92 లక్షలు మంజూరై, మార్కెట్ యార్డు ప్రధాన ద్వారం నుంచి గోదాం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురావడంలో మరింత సౌకర్యం కలగనుంది. ఈ నిధుల మంజూరుతో పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్లు మరింత ఆధునికంగా రూపుదిద్దుకోనున్నాయని, రైతులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కోడకండ్ల, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, రైతులు, హమాలీలు, వ్యాపారులు మరియు ప్రజాప్రతినిధులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఈ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జగిత్యాల చిన్నారి జవ్వాజి ఆరాధ్యకి అరుదైన గౌరవం

**8 ఏళ్ల వయసులో 14 నిమిషాలు 33 సెకన్ల పాటు "రాజ భుజంగాసనం" చేసి 'ఐబీఆర్ అచీవర్' బిరుదు సొంతం**




**జగిత్యాల మీడియా టుడే- ఆగస్ట్ 3**

జగిత్యాల పట్టణానికి చెందిన అడ్వకేట్ కీర్తిశేషులు జవ్వాజి రఘురాం కుమారుడై న జవ్వాజి మిథున్ కుమార్ జవ్వాజి సంతోషి నిల కుమార్తె జవ్వాజి ఆరాధ్య యోగా రంగంలో అసాధారణ ప్రతిభ కనబరిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి ప్రతిష్ఠాత్మకమైన ఐబీఆర్ అచీవర్ బిరుదును పొందింది. 2018 జనవరి 30న జన్మించిన ఆరాధ్య జగిత్యాల పట్టణంలో ని అకడమిక్ హైట్స్ విద్యాలయంలో 4 వ తరగతి విద్యను అభ్యసిస్తూ కేవలం 8 సంవత్సరాల వయస్సులో యోగా మ్యాట్‌పై రాజ భుజంగాసనం (కింగ్ కోబ్రా పోజ్)ను 14 నిమిషాలు 33 సెకన్ల పాటు నిరాటంకంగా ప్రదర్శించి ఈ అరుదైన గుర్తింపును సాధించింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంపాదక మండలి క్షుణ్ణంగా పరిశీలించి, 2026 జనవరి 30న ఈ ఘనతను అధికారికంగా ధృవీకరించింది. ఈ సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు ఆరాధ్య ప్రతిభను అభినందిస్తూ, ఆమె సాధనను దేశవ్యాప్తంగా గుర్తించి ఐబీఆర్ అచీవర్ గా ప్రకటించారు. ఈ అరుదైన విజయం జగిత్యాల జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికీ గర్వకారణంగా నిలిచింది. చిన్న వయస్సులోనే యోగా ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, శారీరక దృఢత్వం సాధించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆరాధ్యను పలువురు అభినందిస్తున్నారు. నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే వయస్సు అడ్డంకి కాదని జవ్వాజి ఆరాధ్య మరోసారి నిరూపించింది అని పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఆమెభవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**పేద, మధ్యతరగతి ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం.**

**నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్**




**కోదాడ, ఆగస్టు 03 (మీడియా టుడే)-:**

దేశంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూధరల పెరుగుదల కారణంగా పేదలు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, చిన్న ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంట నూనె, పప్పుధాన్యాలు, బియ్యం, కూరగాయలు, పాలు, గుడ్లు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య కుటుంబాల నెలవారీ బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయని, దీనివల్ల కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు, విద్య, వైద్యం, గృహ అద్దెలు, ఇతర సేవల ఖర్చులు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరే విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల ప్రయోజనాలనువిస్మరిస్తున్నాయని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా పౌర సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని, పేద కుటుంబాలకు రేషన్ ద్వారా మరిన్ని నిత్యావసర వస్తువులను అందించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, పేద మరియు మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు కనీస వేతనాలను పెంచాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ధరల నియంత్రణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రజలకు ఉపశమనం కల్పించకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మట్టిపెల్లి సైదులు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగపల్లి శ్రీను పాల్గొన్నారు.

# కరాటే పోటిల్లో కిట్స్ విద్యార్థి నికి బంగారు పతకం



**కోదాడ, ఆగస్టు 03 (మీడియా టుడే)–:** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నికి ఖమ్మం లో నిర్వహించిన నేషనల్ ఛాంపియన్షిప్ కరాటే పోటిల్లో ప్రతిభ కనబరిచారు.ఈ పోటిల్లో బీటెక్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం. అంజలి బంగారు పతకం సాధించింది. ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన విద్యార్థినిని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమం లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ శివాజీ,విభాగాది పతులు,అధ్యాపకులు, కరాటే శిక్షకులు మాధవి లత అభినందించారు.

# కోరుట్ల అస్తిత్వానికి నిదర్శనం బుర్జుగడి

**ఎంతో చారిత్రాత్మక నైపధ్యం ఉంది..**

**అందులో 11వ శతాబ్దం నాటి మెట్ల బావి, కోరుట్ల గ్రామ దేవత అయిన మైసమ్మ గుడి ఉన్నాయి..**

**మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు..**

**ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోరుట్ల గడి పై కబ్జాదారుల కళ్ళు పడ్డాయి..**




**జగిత్యాల మీడియా టుడే– ఆగస్ట్ 3** సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కే. సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల అస్తిత్వానికి చరిత్రకు నిదర్శనం బురుజు గడిలు..వాటిని కబ్జా చేయాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారు..11వ శతాబ్దం నాటి మెట్ల బావి ఆ గడిలో ఉన్నది..రాష్ట్రంలోనే చాలా అరుదైనవి..కోరుట్ల గ్రామ దేవత అయిన మైసమ్మ తల్లి కూడా ఆ గడిలోనే ఉంది..అలాంటి చారిత్రాత్మక నేపథ్యం ఉన్న గడి పై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కబ్జాదారుల కన్ను పడింది.ఈ విషయంపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదు..అందుకే బాధ్యతగల నాయకునిగా వచ్చి కలెక్టర్ గారికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశాను..మున్సిపల్ లో కౌన్సిలర్లు కోరిన కూడా వీఎల్టి లను రద్దు చేయడం లేదు..కబ్జాదారులను హెచ్చరిస్తున్న..మా మౌనాన్ని సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు..ఎవరైనా అక్కడ ఎలాంటి అక్రమ కట్టడాలు మొదలుపెట్టిన ఇన్ని రోజులు హుందాగా ఉన్న మేము దాన్ని కచ్చితంగా కుల్చివేస్తాం..ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించం.కోరుట్ల చరిత్ర పరిరక్షణకు ఎక్కడికైనా వెళ్తాం. ఏదైనా చేస్తాము..

# 58 డివిజన్ అభివృద్ధి పనుల పరిశీలన దుర్గా ప్రసాద్




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరం 58 వ డివిజన్ నందు ఈ మధ్య కాలం కోటి రూపాయలను సుడా నిధుల నుండి అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది.ఆ పనులను ఈ రోజు డివిజన్ లో తిరుగుతూ పరిశీలించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, గ్రంధాలయం చైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్యరగర్లహనుమంతరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, డివిజన్ నాయకులు నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు, నల్లమల వేణు, కుంచేపు ఆశయ్య, కర్నె నరేందర్, సిపిఐ జిల్లా నాయకులు బోడా వీరన్న,మున్సిపల్ అధికారులు ఇఇ మురళి, డిఇ శ్రీనివాసరావు, ఏఇ తేజ ఎలక్ట్రికల్ ఏఇ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ కొండలరావు , పాలకుర్తి కృష్ణ మరియు బొగ్గరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా పువ్వళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ డివిజన్ నందు కాంగ్రెస్ పార్టీ హయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 5 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని వీటిని మరింత వేగవంతం చేసి నగరాన్ని అభివృద్ధి లో ముందంజలో ఉంచడమే తమ లక్ష్యం అని అన్నారు.. అదేవిధంగా డివిజన్ లోనే గవర్నమెంట్ స్కూల్ మరియు అంగన్వాడీ కేంద్రాన్ని పరిచీలించటం జరిగింది.

# 20 కిలోల గంజాయి రవాణా కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

## చెరో రూ.25 వేల జరిమానా కోర్టు సంచలన తీర్పు




**కొత్తగూడెం, లీగల్ ఆగస్టు 3 వినోద్ మీడియా టుడే** మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్న న్యాయస్థానాలు మరోసారి స్పష్టమైన సందేశం ఇచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు చెరో రూ.25 వేల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారుప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం, 2020 మార్చి 22న బూర్గంపాడు ఎస్ఐ బి. బాలకృష్ణ సిబ్బందితో కలిసి సారపాక బస్‌స్టాప్ సెంటర్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, హోండా స్కూటీపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరిని ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన బీమనపల్లి శ్రీనివాసులు, రావీరాల లక్ష్మీనారాయణలుగా గుర్తించారు. అనంతరం బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, అప్పటి ఏఎస్ఐ కే. సోమేశ్వరరావు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐలు పి. నవీన్, టి. సత్యనారాయణ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో ఏడుగురు సాక్షుల వాంగ్మూలాలు, స్వాధీనం చేసుకున్న గంజాయి, ఇతర ఆధారాలను పరిశీలించిన కోర్టు నిందితులపై అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించింది. దీంతో ఇద్దరికీ ఐదేళ్ల జైలు శిక్ష, చెరో రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.ఈ కేసులో ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. ఫణికుమార్ వాదనలు వినిపించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ అక్రమ్ కేసు నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. “మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది” అనే అభిప్రాయం న్యాయవర్గాల్లో వ్యక్తమవుతోంది.

# తక్షశిల పాఠశాల పై చర్యలు తీసుకోండి

**కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి, యువజన సంఘం నాయకులు**




**మహబూబ్ నగర్ మీడియా టుడే ప్రతినిధి:** పట్టణ కేంద్రంలో తెలం గాణ చౌరస్తా నవోదయ హాస్పిటల్ పక్కన తక్షశిల పాఠశాల పేరుతో శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థ దోపిడి ని అరికట్టి ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగటమాడుతున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యోజన సంఘాల నాయకులు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నందు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ రాము, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుపుతున్నారని, తక్షణమే ఎంక్వయిరీ చేసి విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి పాఠశాల యజమానంపై క్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 1 ప్రకారం మున్సిపల్ పర్మిషన్ లేదు. తక్షశిల పాఠశాల పేరు మీద నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలకు సేఫ్టీ అనుమతి లేదు. పాఠశాలకు శానిటేషన్ లేదు. పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కి మరియు నాన్ టీచర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదు. విద్యార్థుల దగ్గర ఫీజులు వాసులు చేసి ఒక్క నెలలో కొన్ని లక్షల రూపాయలు టర్నోవర్ చేసి ప్రభుత్వానికి జీఎస్టి కట్టడం లేదు. బిల్డింగ్ యొక్క కెపాజిట్ ప్రకారం 450–500 మంది విద్యార్థులు ఉండాలి.కానీ విద్యార్థుల సంఖ్య900 మందికి పైనా ఉంటున్నారు.... ఏదైనా సమస్య జరిగితే భాద్యులు ఎవరు. దాదాపుగా సగం కన్నా ఎక్కువ క్లాస్ రూం లో వెంటిలేషన్ లేదు.. విద్యార్థులను మానసికంగా ఎక్కువ ఒత్తిడి చేస్తున్నారు.పాఠశాలలో దాదాపుగా 900 మంది విద్యార్థులు ఉంటే 4 లేదా 5 టాయిలెట్స్ మాత్రమే ఉన్నాయి. గతంలో తక్షశిలా సొసైటీ ప్రకారం నడుస్తున్నది. కానీ ఇప్పుడు. శ్రీ చైతన్య సొసైటీ, నలంద సొసైటీ పేరు మీద నడుస్తుంది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మొత్తం 4 శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలు ఉంటే,ఏ ఒక్క పాఠశాలకు కూడా ఆట స్థలాలు లేవు తక్షశిల పాఠశాలలో నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలకు ఎలాంటి ఎన్ఓసి లు లేవు. విద్యార్థులు ఆల్టర్నేట్గా దిగడానికి ఆధారం ఉండాలి. జరగరానిది ఏమైనా జరుగుతే విద్యార్థులు ఎలా బయటికి వస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, టెక్నో సి బ్యాచ్, ఐపీఎల్, కో ఐపీఎల్ మేడికో. కోర్సులు పెట్టి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసి లక్షల రూపాయలు దోసుకుంటున్నారు. స్థానిక ఎంఈఓ డీఈవో లకి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదు. తక్షణమే అధికారులు స్పందించి శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. అలాగే ఎంఈఓ డిఈఓ లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు, ఈశ్వర్, శివ, రవి,తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లయ్య అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను విమర్శిస్తే సహించేది లేదు: - చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.**

**మల్లయ్య యాదవ్ మాటల నమ్మే స్థితిలో ప్రజలు లేరు : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్కా బిక్షపతి.**

**నడిగూడెం, ఆగస్టు 03(మీడియా టుడే)–:** మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కరివిరాల మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం పై చేసిన అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పాఠశాలను విజిట్ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనమును, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు, మధ్యాహ్న భోజనం నిర్వహణకు మెస్ చార్జీలు పెంచి,మెనూ ప్రకారం చక్కటి నాణ్యమైన భోజనం అందిస్తుంటే మాజీ ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం పై అబద్ధపు ప్రచారం చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు.తన ఉనికిని కాపాడుకోవడం కోసం పాఠశాలలో రాజకీయాలు చేయటం తగదన్నారు. కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతులపై,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణ చేస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. కరివిరాలకు మోడల్ స్కూల్ మంజూరు చేపించిన ఘనత కూడా ఉత్తమ్ దంపతులకే దక్కుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మొక్కా బిక్షపతి మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ తన సొంత గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ కు ఆయన చేసింది ఏమీ లేదని,కనీసం సొంత గ్రామానికి ఆర్టీసీ బస్సు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, మోడల్ స్కూల్ కు ప్రత్యేక బస్ సర్వీస్ కల్పించాలని,బీసీ బాలుర




హాస్టల్ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రం నీలిమా గాంధీ సర్పంచులు దున్నా శ్రీనివాస్,వేల్పుల సోమయ్య అట్టూరి పుష్ప నాగేదర్ రెడ్డి నాయకులు గుండు శ్రీను,పందిరి వెంకటరెడ్డి, బడేటి వెంకటేశ్వర్లు, దేవబత్తిని రమేష్, కాసాని శివ,బాణాల నాగరాజు,పాతకోట్ల నాగేశ్వరరావు, సుబ్బారావు స్వామి భారీ వెంకన్న, పల్లపు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి విజయ్, రామయ్య హుస్సేన్, జానీ, రమేష్, మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు

# 15వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభం**

**- ప్రజల అవసరాలకే అభివృద్ధి పనులు : నిర్మలా జగ్గారెడ్డి**





**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 3.** పట్టణంలోని 15వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ సుష్మితా ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వార్డుల్లో మౌలిక వసతులను మెరు గుపరిచే పనులు కొనసాగుతాయని తెలిపారు.వార్డు కౌన్సిలర్ సుష్మితా ప్రశాంత్ మాట్లాడుతూ 15వ వార్డు ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు శైలేష్ రెడ్డి, నవాజ్, వీణ కిరణ్, కాంగ్రెస్ నాయకులు రాజంపేట శ్రీనివాస్, కసిని రాజు, మోహన్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు అరిఫ్, ఎస్సీ సెల్ నాయకులు చిన్న, మనోజ్, ఇంతియాజ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# టీసీ పేరుతో రూ.3 వేల దోపిడీ..!

**మానస వికాస్, స్వాతి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ**

**టీసీ ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం - డీఈఓ తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్**

**పాల్వంచ ఆగస్టు 3: వినోద్ మీడియా టుడే** ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) ఇవ్వడం పాఠశాలల చట్టబద్ధమైన బాధ్యత కాగా, దానిని కూడా ఆదాయ మార్గంగా మార్చి విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేయడం దారుణమని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పీడీఎస్‌యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా మండిపడింది. కొత్తగూడెంలోని మానస వికాస్ పాఠశాల, పాల్వంచలోని స్వాతి పాఠశాలల్లో టీసీ జారీ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించింది. విద్య హక్కును వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడటం సిగ్గుచేటని పేర్కొంది.జిల్లా అధ్యక్షుడు బి. వీరభద్రం విడుదల చేసిన ప్రకటనలో, టీసీ ఇవ్వకపోవడం వల్ల గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ఓ విద్యార్థిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు చెల్లించే గడువు దాటిపోవడంతో పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయిందని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పదేపదే జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంటనే ప్రత్యేక విచారణ జరిపి, టీసీ పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేసిన పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,



బాధిత విద్యార్థులకు వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇప్పించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.ప్రైవేటు విద్యాసంస్థల ఇష్టారాజ్యాన్ని ప్రభుత్వం నియంత్రించాలని, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని పీడీఎస్‌యూ హెచ్చరించింది.

# త్రిపురారం గ్రామసభలో ప్రజా సమస్యలపై బీజేపీ గళం

## నీటి సమస్య, ఉపాధి హామీ పనుల్లో జాప్యంపై అధికారులను నిలదీసిన బీజేపీ నాయకులు



మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో )
త్రిపురారం, ఆగస్టు 03:

త్రిపురారం గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో భారతీయ జనతా పార్టీ త్రిపురారం మండల అధ్యక్షులు రెమడాల రమేష్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామ ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై మాట్లాడుతూ, గతంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో జరిగిన అవకతవకల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై గ్రామసభలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకం (వీ+బీ=జు+రా) అమలులో జరుగుతున్న జాప్యంపై కూడా బీజేపీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు లేవనెత్తిన ప్రధాన అంశాలు:- ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కూలీలకు 100--125 రోజుల వరకు పని కల్పించే అవకాశాలు ఉన్నప్పటికీ, కనీసం 50 రోజుల పని కూడా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.- ఇప్పటివరకు ఎంతమంది కూలీలకు పని కల్పించారో, ఎంతమంది ప్రత్యక్షంగా లబ్ది పొందారో గ్రామసభలో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.- కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రోజువారీ రూ.327 వేతనం ప్రకారం కార్మికులకు పూర్తి వేతనం చెల్లిస్తున్నారా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రెమడాల రమేష్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చూడడం, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బీజేపీ బాధ్యత అని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే ప్రతి అంశంపై బీజేపీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు

### -మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము

మర్కూక్ ఆగస్టు 03
(మీడియా టుడే )



మర్కూక్ రైతు వేదికలో సోమవారం ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ వెబ్ ఎక్స్ ద్వారా ఎఫ్ఎఫ్ఎస్ (ఫ్రేమవర్క్ ఫర్టిలైజర్ సేల్) యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీ నుండి మర్కూక్ మండలంలో ఎఫ్ఎఫ్ఎస్ ఫ్రేమవర్క్ ఫర్టిలైజర్ యాప్ అమలులోకి రానుందని తెలిపారు.అన్ని ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఈ యాప్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు నిర్వహించాలని సూచించారు.యాప్ వినియోగ విధానం,రైతుల వివరాల నమోదు,ఎరువుల విక్రయ ప్రక్రియ మరియు నిబంధనలపై డీలర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,మర్కూక్ మండలంలోని ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### -అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 03



ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో మహేశ్వర్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# వర్షాలు కురవాలని గంగమ్మ తల్లికి బండ పానకం పూజ

మీడియా టుడే
(నల్లగొండ జిల్లా బ్యూరో )త్రిపురారం, ఆగస్టు 3:





నల్గొండ జిల్లా త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామంలోని గంగమ్మ తల్లికి వర్షాలు కురవాలని సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో బండ పానకం పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కులబాంధవులు చెందిన మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పానకం బిందెలతో ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, గతంలో కూడా ఇదే విధంగా బండ పానకం పూజ నిర్వహించగా మంచి వర్షాలు కురిశాయని గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి యాదవ కుటుంబం నుంచి ఆడపిల్లలు పాల్గొని పూజ చేయడం వల్ల గంగమ్మ తల్లి అనుగ్రహంతో వర్షాలు కురుస్తాయనే విశ్వాసంతో ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామం మాత్రమే కాకుండా లోకమంతా పచ్చగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రతి సంవత్సరం ఈ పూజను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు కురిసిన అనంతరం గంగమ్మ తల్లికి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ అని పెద్ద గొల్ల బుర్రి పెద్దులు వివరించారు.ఈ కార్యక్రమంలో బుర్రి వెంకులు, కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు, పుట్టల వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, మడుపు వెంకటేశ్వర్లు, అలాగే గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలి

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమిష్టి కృషి అవసరం

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్

ములుగు జిల్లా జులై03(మీడియా టుడే)



మత్తు పదార్థాల వల్ల సమాజంలో అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నందున వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ డ్రగ్స్‌పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్‌లో సహజసిద్ధమైన మత్తు పదార్థాలు, సింథటిక్ డ్రగ్స్ అనే రెండు రకాల మత్తు పదార్థాలు అక్రమంగా అందుబాటులో ఉన్నాయని, వాటి తయారీ, రవాణా, విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన లేకపోవడం వల్లనే రైతులు గంజాయి సాగు చేస్తే రైతుబంధు సాయం నిలిపివేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు అత్యుత్సాహం ప్రదర్శించాలనే ఉద్దేశంతో మత్తు పదార్థాలను సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బృందాల ద్వారా గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తుల ప్రవర్తన భిన్నంగా ఉంటుందని, అలాంటి పరిస్థితులను ఉపాధ్యాయులు, అధికారులు గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత తాత్కాలికంగా శరీర ఆకృతిని పెంపొందించుకోవడం కోసం స్టెరాయిడ్స్‌కు అలవాటు పడటం వారి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు పదార్థాలకు బానిసైన వారికి చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తెలిసి తెలియక గంజాయి సేవించే వ్యక్తులతో కలిసి తిరిగినా, రవాణా చేసే సమయంలో వారితో ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన లేక చాలామంది సహాయం చేస్తున్నారని, సహకరించిన వారిపై కూడా సమాన శిక్షలు అమలవుతాయని స్పష్టం చేశారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, నార్కోటిక్ డీఎస్పీ రమేష్,ఎస్ డి టీ ప్రతాప్, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీ వసతి గృహాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం: రాళ్లవాగు తాత్కాలిక రోడ్డుపై నరకం చూస్తున్న వాహనదారులు

## కొద్దిపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న భారీ గుంతలు -బుద్ధారం, పరకాల, భూపాలపల్లి వెళ్లే ప్రయాణికుల నిత్య అవస్థలు

## ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి శాశ్వత రోడ్డు నిర్మించాలని డిమాండ్



ములుగు జిల్లా బందారుపల్లి జులై03(మీడియా టుడే)

ములుగు జిల్లా కేంద్రం నుండి బందారుపల్లి మీదుగా నూతనంగా నిర్మించిన రాళ్లవాగు బ్రిడ్జి ఇరువైపులా వేసిన తాత్కాలిక మట్టి రోడ్డు ప్రస్తుతం మృత్యుకూపంగా మారింది. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ తాత్కాలిక రహదారి పూర్తిగా కొట్టుకుపోయి, భారీ గుంతలుగా తయారైంది. అధికారులు కేవలం మట్టి పోసి వదిలేయడంతో, వర్షపు నీరు చేరి రోడ్డంతా బురదమయంగా మారింది.బైక్ల ప్రాణ సంకటం.. భారీ వాహనాల బీభత్సంఈ మార్గం గుండా ములుగు నుండి బుద్ధారం, పరకాల మరియు భూపాలపల్లి వైపు వెళ్లే నిత్య ప్రయాణికులు, బైక్ వాహనదారులు ఈ లోతైన గుంతల్లో పడి నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న చిన్న వాహనాలు వెళ్లడానికి కనీసం దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు, ఈ తాత్కాలిక రోడ్డుపైనే భారీ వాహనాలు సైతం మితిమీరిన లోడ్‌తో ప్రయాణిస్తుండటంతో గుంతల తీవ్రత మరింత పెరిగి, రోడ్డు పూర్తిగా అతుకులమయమైపోయింది. రాత్రి వేళల్లో ఈ దారిలో ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలికేవలం తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లతో కాలయాపన చేయకుండా, బ్రిడ్జి ఇరువైపులా తక్షణమే నాణ్యమైన శాశ్వత బీటీ లేదా సీసీ రోడ్డును నిర్మించాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవించకముందే జిల్లా కలెక్టర్, రోడ్లు ఌ భవనాల (ఆర్అండ్‌బీ) శాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి ఈ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు మీడియా ద్వారా గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా కలెక్టరేట్ జులై03(మీడియా టుడే)




స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాడ్వాయి మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్ డి సి ప్రతాప్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల కల్పన

### శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్లను పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.



ములుగు జిల్లా జులై03(మీడియా టుడే)

బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు, కేజీబీవీ జిల్లా సమన్వయ అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ గత ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో పంపిన ప్రతిపాదనల మేరకు ఈ ఏడాది జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మొత్తం 27 శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలను జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో బీసీ సంక్షేమ శాఖకు ఒకటి, మైనారిటీ సంక్షేమ శాఖకు రెండు, ఎస్సీ సంక్షేమ శాఖకు ఒకటి, విద్యాశాఖకు పది, గిరిజన సంక్షేమ శాఖకు పదమూడు యంత్రాలు కేటాయించినట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో రుతుక్రమ పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, విద్యాసంస్థల్లో వినియోగించిన శానిటరీ నాప్‌కిన్లను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యంత్రాలను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు ప్రతి నెల వాటి వినియోగ వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలోని స్వచ్ఛ భారత్ మిషన్ విభాగానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.త్వరలో సాంకేతిక నిపుణులు సంబంధిత విద్యాసంస్థలకు వచ్చి యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది, చల్వాయి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా కలెక్టరేట్ జులై03(మీడియా టుడే)



ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, వాటిలో భూ సమస్యలు 11, ఇందిరమ్మ ఇళ్లకు 18, పెన్షన్లకు 26, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేకపోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, పై స్థాయి కార్యాలయంలో ఏ అధికారికి, ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు.ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నుంచి వచ్చిన దరఖాస్తులను కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కృష్ణవేణి, ఎస్ డి టి ప్రతాప్ అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్షు పెరగాలంటే ప్రోటీన్ తగ్గించాలా

**తాజా పరిశోధనలో కీలక విషయాలు! -డాక్టర్. ఎండి డిసి. తిరుపతిరావు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 03 :** డాక్టర్. ఎండి డిసి. తిరుపతిరావు సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ మాట్లాడుతూ ఆరోగ్యం, ఆయుష్షుపై ప్రోటీన్ నియంత్రణ ప్రభావంపై కీలక అధ్యయనం.మితమైన ప్రోటీన్ జీవక్రియను మెరుగుపర్చి వృద్ధాప్యాన్ని నెమ్మదిస్తుందని వెల్లడి.శరీర శ్రమ తక్కువగా ఉన్నవారికి ఈ విధానం ఎక్కువ మేలు చేస్తుందని సూచన:క్రీడాకారులు, వృద్ధులకు మాత్రం అధిక ప్రోటీన్ అవసరమని స్పష్టంప్రోటీన్ విషయంలో వ్యక్తిగత అవసరాలను బట్టి నిర్ణయం తీసుకోవాలని సలహాఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించాలని అందరూ కోరుకుంటారు. ఇందుకోసం మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ప్రోటీన్ శరీరానికి అత్యవసరమని, కండరాల నిర్మాణానికి కీలకమని మనందరికీ తెలుసు. అయితే, అవసరానికి మించి ప్రోటీన్ తీసుకోవడం అందరికీ మంచిది కాదని, ముఖ్యంగా శారీరక శ్రమ తక్కువగా ఉన్నవారిలో ఇది జీవక్రియ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని ఒక కొత్త శాస్త్రీయ సమీక్ష వెల్లడించింది.అమెరికాలోని విస్కాన్సిన్-మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు బెయిలీ ఎ. నాఫ్, డడ్లీ డబ్ల్యు. లామింగ్ 350కి పైగా అధ్యయనాలను విశ్లేషించి ఈ నిర్ధారణకు వచ్చారు. వీరి పరిశోధనా పత్రం 'సెల్ ప్రెస్ బ్లూ' అనే ప్రముఖ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. దీని ప్రకారం, ప్రోటీన్‌ను పూర్తిగా మానేయడం కాకుండా, మితంగా తగ్గించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తేలింది. ముఖ్యంగా జీవక్రియ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, జీవసంబంధ వృద్ధాప్య ప్రక్రియ నెమ్మదిస్తుందని ఈ అధ్యయనం స్పష్టం చేసింది.పరిశోధనలో ఏం తేలింది:మితమైన ప్రోటీన్ నియంత్రణ వల్ల శరీరంలోని కణాలపై ఒత్తిడి తగ్గుతుందని, పోషకాలను గ్రహించే విధానం మెరుగుపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. దీనివల్ల వయసుతో పాటు వచ్చే అనేక వ్యాధుల ముప్పు తగ్గుతుంది. కేలరీలను తగ్గించడం వల్ల ఆయుష్షు పెరుగుతుందని గతంలో అనేక అధ్యయనాలు చెప్పినప్పటికీ, చాలా మందికి దాన్ని ఆచరించడం కష్టంగా ఉంటుంది. అయితే, ప్రోటీన్‌ను మితంగా తీసుకోవడం అనేది మరింత ఆచరణీయమైన మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ప్రోటీన్‌లో ఉండే ఐసోలూసిన్, వాలైన్ వంటి కొన్ని అమైనో ఆమ్లాలను ఎక్కువగా తీసుకున్నప్పుడు, అవి శరీరంలో వృద్ధాప్యాన్ని వేగవంతం చేసే మార్గాలను ప్రేరేపిస్తాయి. వీటిని నియంత్రించడం వల్ల ప్రోటీన్ మొత్తాన్ని తగ్గించినప్పుడు కలిగే ప్రయోజనాలే కలుగుతాయని తేలింది. ప్రోటీన్ తక్కువగా తీసుకున్నప్పుడు శరీరంలో ఎఫ్ జిఎఫ్ 21 అనే హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. ఈ హార్మోన్ శక్తి వినియోగాన్ని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, వాపును తగ్గించడం వంటి పనుల ద్వారా జీవక్రియను మెరుగుపరుస్తుందని జంతువులపై చేసిన ప్రయోగాల్లో తేలింది.ఎవరు జాగ్రత్తగా ఉండాలి:అయితే, ప్రోటీన్ నియంత్రణ అనేది అందరికీ వర్తించదని పరిశోధకులు స్పష్టం చేశారు. ప్రోటీన్ అవసరాలు వ్యక్తి వయసు, శారీరక శ్రమ, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటాయి. వ్యాయామం చేసేవారు, క్రీడాకారులకు కండరాల మరమ్మతు, పెరుగుదలకు అధిక ప్రోటీన్ అవసరం.అలాగే, గర్భిణులు, వృద్ధులు, కండరాల క్షీణత సార్కోపీనియా సమస్య ఉన్నవారు కూడా వైద్యుల సూచన మేరకు ఎక్కువ ప్రోటీన్ తీసుకోవాలి.ఆధునిక సమాజంలో ఎక్కువ మంది శారీరక శ్రమకు దూరంగా ఉంటున్నారని, వీరు తమకు అవసరమైన దానికంటే ఎక్కువ ప్రోటీన్‌ను తీసుకుంటున్నారని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రోటీన్ ఎక్కువ తీసుకుంటే మంచిది అనే ప్రచారాన్ని గుడ్డిగా నమ్మవద్దని, వయసు, శ్రమ స్థాయిని బట్టి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పోషకాహార నిపుణుల సలహాతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మొత్తం మీద, ప్రోటీన్ శరీరానికి తప్పనిసరి అయినా, అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లుగా దానిని మితంగా తీసుకోవడమే ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఈ అధ్యయనం సారాంశం.. డాక్టర్. ఎండి డిసి. సీనియర్ వైద్యులు: తిరుపతిరావు చైతన్య హాస్పిటల్ కరీంనగర్ తెలిపారు.

# ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి: డీలర్ సురేష్ శానే

**భైంసా ఆగస్టు 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

భైంసా పట్టణంలోని శాస్త్రి నగర్, గోపాల్ నగర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపులు) దుకాణాల్లో రేషన్ కార్డుదారులు పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రతి రేషన్ కార్డులోని సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రేషన్ దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు.ఈ-పాస్ బయోమెట్రిక్ యంత్రాల ద్వారా వేలిముద్రలు నమోదు చేసి ఈ-కేవైసీ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ స్వయంగా హాజరై బయోమెట్రిక్ ధృవీకరణ చేయించుకోవాల్సి ఉండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ నెలకొంది.ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు నేరుగా పాఠశాలల నుంచి తీసుకువచ్చి ఈ-పాస్ యంత్రం ద్వారా వారి ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు కుటుంబ సభ్యులందరి ఈ-కేవైసీ పూర్తయ్యేలా ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.ఈ సందర్భంగా శాస్త్రి నగర్, గోపాల్ నగర్ రేషన్ డీలర్ సురేష్ శానే మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ-కేవైసీ గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులు చివరి తేదీ కోసం వేచి ఉండకుండా వీలైనంత త్వరగా తమ సమీప రేషన్ దుకాణానికి వచ్చి బయోమెట్రిక్ ధృవీకరణతో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి సభ్యుడు, చిన్నారులు సహా, తప్పనిసరిగా హాజరై ఈ-పాస్ యంత్రంలో వేలిముద్రలు నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గడువు ముగిసేలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా భవిష్యత్తులో రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందుకోవాలంటే ప్రతి రేషన్ కార్డుదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు, రేషన్ డీలర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.




# మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు పటిష్ట ప్రణాళిక

**పర్యాటక అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి: -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:

మెదక్ జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్వీ కన్సల్టెంట్ ప్రతినిధులు నందన, పర్యాటక శాఖ డీఈ శ్రీశైలం, ఈడీఎం సందీప్, డీపీఆర్వో రామచంద్రరాజు తదితర అధికారులతో కలిసి జిల్లా పర్యాటక అభివృద్ధిపై చర్చించారు.సమావేశానికి ముందు ఆర్వీ కన్సల్టెంట్ ప్రతినిధులు, పర్యాటక శాఖ అధికారులు మెదక్ ఖిల్లా, పోచారం అభయారణ్యాన్ని సందర్శించి అక్కడి పర్యాటక అవకాశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ పర్యాటక ప్రాంతాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఆకర్షణీయమైన పర్యాటక ప్రణాళికల రూపకల్పన, చారిత్రక మరియు ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామపంచాయతీ అవినీతి పరంగా మారిపోయింది

**చిలుకూరు :-ఆగస్ట్ 3(మీడియా టుడే )**

గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ గారికి టోపీ పెట్టారు చీ=+ూ వర్కులు 40 లక్షలు చేస్తే వాటి కింద ూజ 200000 బిల్లులు పడితే వాటిని ఎవరికీ తెలియకుండా డ్రా చేసారు,ప్రజా పరిపాలనలోని 90 రోజుల ప్రణాళికలో కానీ నారాయణపురంలో ఎటువంటి పనులు చేయకున్నా 2025 సంవత్సరం 2026 సంవత్సరాలుగా చిలుకూరు మండలంలోని అత్యధిక బిల్లులు డ్రా చేసిన గ్రామపంచాయతీ రికార్డు నమోదు చేసుకో ఎంత అక్రమాలు జరుగుతున్నాయో ఒక్కసారి చూడండికార్యదర్శి గారు లైట్ లేసిన మూడు నెలలకి మళ్ళా తిరిగి స్తంభాలకు నెంబర్లు మార్చి సర్పంచ్ గారి పేరురెండోసారి వేసి రెండుసార్లు బిల్లు తీసుకొని చేసి గ్రామపంచాయతీ నిధులకు గండి కొట్టారుగ్రామపంచాయతీ ఇంటి పన్ను బిల్లులు రెండు బుక్కులు తయారుచేసి దొంగ బిల్లులు ఇచ్చే గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు గతం లో గ్రామపంచాయతీ దాతలు ఇచ్చిన భూములను ఉన్న కాగితాలను మాయ చేసి వాటిని వేరే వారికి అంటగట్టాలని చూస్తున్నారు అక్రమంగా ఎంబీలు చేసుకుని ఏ పని చేయకుండానే కార్యదర్శి గారు ఎన్నో బిల్లులు డ్రా చేశారు వీటికి కాంట్రాక్టర్లుగా మల్టీపర్పస్ వర్కలు గ్రామపంచాయతీ శుభ్రం చేయాల్సిన వారే ఎకౌంట్లో లక్షలు లక్షలు బిల్లులు కొట్టారు చేసుకొని ఏనాడు కూడా గ్రామ ప్రజలకు అందుబాటు లేకుండా ప్రజలను ఇబ్బంది పాలు చేస్తూ ఎవరైనా గ్రామపంచాయతీ వస్తే ఎందుకు వస్తున్నారని బెదిరించి పంపిస్తున్నారునేను గ్రామపంచాయతీ కుంట 80000 రూపాయలు జనరల్ పనులు బిల్లు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినా కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు మొక్కలకు నీళ్లు పోసినందుకు యాంకర్ లో వాటర్ బిల్లు కింద1 30000 ఇస్తే ఎవరికి తెలియకుండా డ్రా చేసారు గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రైనేజీలు ఇతర ఇతర పనులు చేయాలి ఒక ఇద్దరిని ఏ పనులు చేయకుండా అ వారిని కమిషన్ కోసం కాంట్రాక్టులు గా పెట్టుకుని అక్రమంగా వసూలు చేస్తున్నారు ఇద్దరు ముసలివారైనా పై అధిక భారం వేసి వారిని ఇబ్బంది పెడుతున్నారు ఒక సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పరిపాలించిన నా డబ్బులే దొంగసాటుగా డ్రా చేశారండీ ఇక అమాయకులకు వచ్చే నిధులు వారికి రాణిస్తారు 2025. సంవత్సరం2026 నారాయణపురం గ్రామపంచాయతీ ఎంత అవినీతి మారింది అన్ని వివరాలతో మీకు అందిస్తాం 2025 నుంచి ఎంతవరకు అసలు ఏ పనులు చేశారు మీ అందరికీ తెలుసు ఏ పని చేయకుండా ఎందుకు ఇంత బిల్లులు డ్రా చేస్తున్నారు మీరే తెలుసుకోవాలి ఆ బిల్లులు చాలా చివరికి మాకు వచ్చిన బిల్లులు కూడా డ్రా చేసుకుంటున్నారు అంటే ఊరు పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలి



## ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి గారి కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జారే



**(మీడియా టుడే )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు ఆగష్టు 3**

రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాల ద్వారా ప్రతి నెల 1వ తేదీనే జీతాల చెల్లింపు, రూ. 1.5 కోట్ల వరకు ఉచిత ప్రమాద బీమా కవరేజీ కల్పించడం గర్వకారణమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి అధ్యక్షతన సీఎం రేవంత్ రెడ్డి గారు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించిన చారిత్రాత్మక ప్రయోజనాలపై ప్రత్యేక వివరణ మరియు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు....

# మైనర్ల ప్రేమ వ్యవహారం

**మందలించిన కళాశాల యాజమాన్యం-**

**-ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చోటుచేసుకున్న ఘటనపై జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ఎం ఎస్ ,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ,అయిసా జిల్లా అధ్యక్షులు అశోక్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎసు యు,మస్తాన్తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రేమ వ్యవహారం పేరుతో విద్యార్థిని మందలించడం, దాని వల్ల విద్యార్థి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరమని అన్నారు.విద్యార్థుల సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరిచాల్సిన యాజమాన్యం ఒత్తిడి, అవమానాలకు గురి చేయడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి భరోసా కల్పించే విధంగా విద్యాసంస్థలు వ్యవహరించాలని సూచించారు.

# అంగన్ వాడిలో తల్లిపాల వారోత్సవాలు

**ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి**

**సర్పంచ్ పాశం అనూష**



**మీడియట్ టుడే ఎర్రుపాలెం:**

ఆరు నెలల వరకు పసిపిల్లలకు తల్లిపాలు ఇవ్వడం శ్రేయస్కరమని స్థానిక సర్పంచి పాశం అనుష పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం, రాజుల దేవరపాడు గ్రామంలోని వన్ టు అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాలు వారోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,సర్పంచ్ సోమవారం సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యానికి ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని తల్లులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తదుపరి ర్యాలీ నిర్వహించి తల్లులకు పిల్లల పోషణ గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏ నాగమణి, జి విజయలక్ష్మి, సహాయకురాలు బి సరస్వతి, గర్భిణీలు, బాలింతలు,తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ బాబా బాగోతం బట్టబయలు



**మీ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో నకిలీ బాబా వ్యవహారం కలకలం రేపింది. మాయ మాటలతో ఓ కుటుంబాన్ని నమ్మించి, ఆర్థికంగా, మానసికంగా మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.తాను దైవాంశ సంభూతుడినని, "నన్ను పూజించుకో... నన్నే పెళ్లి చేసుకుంటే నీ జన్మ సార్థకమవుతుంది" అంటూ ఓ యువతిని నమ్మించి వివాహం చేసుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అనంతరం ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని చెప్పి ఇంట్లో తవ్వకాలు కూడా చేయించాడు.అయితే ఎలాంటి గుప్తనిధులు లభించకపోవడంతో కుటుంబ సభ్యుల నగదు, బంగారు నగలను తన ఆధీనంలోకి తీసుకుని విలాసవంతంగా గడిపినట్లు సమాచార విషయం బయటపడడంతో గ్రామం నుంచి పరారయ్యాడు.ఆదివారం తిరిగి గ్రామానికి వచ్చిన నకిలీ బాబాను గ్రామస్థులు గుర్తించి పట్టుకున్నారు. అతడి మోసాలను బహిర్గతం చేస్తూ దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.

## జోగుపర్తివీరభద్రయ్యకుటుంబాన్నిపరామర్శి ంచినమాజీఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి ఆగస్టు 3 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికిచెందిన పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్. జోగుపర్తి వీరభద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సోమవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి అనాసాగరం గ్రామం వెళ్లి జోగుపర్తి వీరభద్ర కుటుంబాన్ని పరామర్శించారు. వీరభద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికిఉపేందర్రెడ్డిసంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఉపేందర్రెడ్డివెంటనేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. కోనయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కోటి సైదా రెడ్డి. తిరుమలపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్. నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు హుస్సేన్. నేలకొండపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ నున్న అనిల్. జోగుపర్తి శ్రీనివాసరావు. తదితరులు ఉన్నారు.

## నూతన నియామకం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 3:**



రాయికల్ మండలం దావనపల్లి గ్రామానికి చెందిన హాపవత్ గంగాధర్ నాయక్ ను బిజెపి ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తనను నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ కు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుకు ధన్యవాదాలు తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణకు, గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 3:**




ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ, డీఏలు ఇచ్చి...హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిం చాలని పీఆర్టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ లో సోమవారం నిర్వహించిన సమావేశంలో సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం, లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము తదితరులు పాల్గొన్నారు.

## సన్మానము



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 3:**

రాయికల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ ఏఈగా బాధ్యతాలు స్వీకరించిన కళ్యాణ్ ను సర్పంచులు, నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చిరంజీవి, ఎంపిఓ సుష్మ, సర్పంచులు తిరుపతి, ప్రసాద్, సంతోష్, నాయకులు బనవత్ రమేష్, గుర్రం మహేందర్, కొడిపెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తవ్వారు... మరిచారు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 3:**

రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రోడ్డు సమీపంలో మున్సిపల్ అధికారులు వారం రోజుల క్రితం గుంత తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. ప్రధాన రహదారి కావడం వల్ల గుంత రాకపోకలకు... వ్యాపారులకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి గుంతను పుడ్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**-సీతారామ' జాప్యం - రైతాంగానికి శాపమే**

**ఆరు నుంచి ప్రచార జైత్రయాత్రలు -మీడియా సమావేశంలో దండి సురేష్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా పాలన సాగించడం లేదని ఆయన తెలిపారు. సోమవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేష్ మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం మినహా మహిళలకు ఇచ్చిన నెలకు రూ.2,500, తులం -బంగారం, పింఛన్ల పెంపు, యువతకు స్కూటీల పంపిణీ సహా ఏ హామీ నెరవేరలేదని అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ లోపభూయిష్టంగా ఉందన్నారు. పంటల బీమా, రైతు బీమా తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన -తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర జాప్యం జరిగిందని ఈ ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ బాటనే కాంగ్రెస్ -పయనిస్తుందన్నారు. ఎల్నినో ప్రభావంతో కరువు ఛాయలు నెలకొన్న నేడు సీతారామ పూర్తయి ఉంటే ఈ జిల్లా సస్యశ్యామలం "అయి ఉండేదని సురేష్ తెలిపారు. ఈ ఏడాది కూడా అరకొర కేటాయింపులు చేశారని ట్రయల్ రన్ నిర్వహించి ఏడాది దాటినా నీటిని అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యంగానే భావించాలన్నారు. ఇప్పటికైనా సీతారామను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి నిధులు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి పేదవానికి ఇండ్లు ఇస్తాం, స్థలం లేకపోతే స్థలమిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజకీయాలు చేస్తుందని స్వయంగా మంత్రుల నియోజక వర్గాల్లోనే రాజకీయాల ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పద్ధతికి స్వస్తి పలికి -అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సురేష్ డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు పరిస్థితులు -నెలకొన్నాయని ఇదే పరిస్థితి కొనసాగితే పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సురేష్ కోరారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువకులు నిర్వహించిన ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నదని మోడీ మొదటి సారి యువత ముందు తలవంచారని ఆయన -తెలిపారు. ఇదే పోరాట పటిమను కొనసాగించాలని జంతర్ మంతర్ స్ఫూర్తితో రానున్న కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలు పురుడుపోసుకోనున్నాయని సురేష్ తెలిపారు.

**ఆరు నుంచి ప్రచార జైత్రయాత్ర :**

ఈనెల ఆరు నుంచి 13 వరకు జాతీయ సమితి పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార జైత్ర యాత్రను నిర్వహించనున్నట్లు సురేష్ తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈ పాదయాత్రలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా -సమస్యలను గుర్తించడంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయనున్నామనిసురేష్ తెలిపారు. ఈనెల ఆరున ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరు నుండి 13వరకు -యాత్రలు కొనసాగుతాయని తెలిపారు. 13న ఖమ్మంలో జరిగే సభతో పాదయాత్రలు ముగుస్తాయని సురేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటిన జంతర్ మంతర్ వద్ద నుంచి సిపిఐ భారీ ర్యాలీ నిర్వహించనుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలిస్తున్నట్లు సురేష్ తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా -సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, -అజ్మీర రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**ఒకే కుటుంబ ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి:**

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 3:**

ఎస్ఐఆర్ (ञ×=) ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన, పూర్తిస్థాయి పారదర్శకతతో పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అత్యంత జాగ్రత్తగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే, వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకొచ్చేలా హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పులులేకుండా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్, ఆర్డీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎన్నికల సూపరింటెండెంట్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు పరామర్శ

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 3:**

రాయికల్ పట్టణంతో పాటు మండలంలో సోమవారం బాధితులను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు. పట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న పాత్రికేయుడు చింతకుంట సాయికుమార్ ను, మండలంలోని కొత్తపేటకు చెందిన నర్సయ్య అనారోగ్యంతో ఉండగా, భూపతిపూర్ లో ఏలేటి సత్య ఇల్లు ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంతో కాలిపోగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. వీరి వెంట యువజన నాయకుడు తాటిపర్తి సికె రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కట్కం రవి, బర్కం మల్లేష్, కొయ్యేడి మైపాల్, అనిల్, శ్రీధర్ రెడ్డి, వాసరి రవి, మచ్చ శేఖర్, కడకుంట్ల జగదీశ్వర్, నాగరాజు, బొమ్మకంటి నవీన్, శ్రీకాంత్, సాయి కుమార్, మొబీన్, రవి, మహేందర్, తదితరులున్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధం

**(మీడియా టుడే )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు ఆగస్టు 3**



ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఉకే రాజులు గారికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టం వాటిల్లింది షార్ట్ సర్క్యూట్తో ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం చుట్టుముట్టాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైంది. ఊకే రాజులు కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఊకే రాజులు గారి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతులకు 24 గంటల కరెంటును అందించాలి



**జనగామ జిల్లా మీడియా టుడే ఆగస్టు03:**

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సోలార్ విద్యుత్తు, థర్మల్ విద్యుత్తు లను ప్రోత్సహిస్తు అనేకమైన సబ్సిడీలను అందిస్తుంటే ,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు కనీసం ఆరు గంటల ఉచిత విద్యుత్తును కూడా అందించలేకపోవడం సిగ్గుచేటని, మండలం లోని అన్ని గ్రామాల రైతులు వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొని వందలో కనీసం 20% కూడా పొలాలను నాట్లు వేయలేని దుస్థితి నెలకొందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని పట్టించుకోని రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు .లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కాసోజు సమ్మయ్య చారి, మండల ప్రధాన కార్యదర్శిలు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, నాయకులు మచ్చ సునీల్, కర్ణాకర్, శంకర్, తండ వినయ్,బాలు నాయక్, బానోత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103